# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 85 సోమవారం , ఏప్రిల్ 27 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-


# ప్రజావాణి వ్యవస్థను రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరించాలి



**హైదరాబాద్ :** 'రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్?లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. ఇవాళ ఉదయం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజావాణిపై మాట్లాడారు.ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి సేవలు : దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్?కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు. వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని స్పష్టం చేశారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు : ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.ఆలస్యం జరిగితే అధికారులదే బాధ్యత : ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలన్నారు. ప్రజా వాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.ప్రజావాణికి విశేష స్పందన : ప్రజల సమస్యలను తెలుసుకునేం దుకు, సత్వర పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అనతి కాలంలోనే దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. తమ సమస్యలను పరిష్కరించాలని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చి, అధికారులకు తమ సమస్యలను విన్నవించుకుంటుంటారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందనే విషయాన్ని తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉన్నదనే అంశంపై ఆయన ఆరా తీశారు. ప్రజావాణి సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం శుభపరిణామం.

## జనగణన వల్ల ప్రభుత్వ పథకాలు నిలిచిపోవు



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** జనగణన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవాలని తెలంగాణ ప్రజలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆది వారం హైదరాబాద్‌లో జనగణనలో భాగంగా దిల్ కుశ గెస్ట్ హౌస్‌లో అధికారుల సమక్షంలో మంత్రి కిషన్ రెడ్డి స్వీయ నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి అధికారిక జనాభా గణన ఇది. రాష్ట్రాభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలకు ఇది పునాది కానుంది. ప్రధానమంత్రి మోదీ అన్నట్లు "మదర్ ఆఫ్ డెమోక్రసీ"లో భాగస్వామ్యం కావడం అంటే, దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించడమే. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం.ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, సమయాన్ని ఆదా చేస్తుంది. ?చాలామంది తమ వివరాలు ఇస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయేమో అని ఆందోళన చెందుతుంటారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ?మీరు ఇచ్చే వివరాల వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బందులు కలగవు. ?జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వడం వల్ల సంక్షేమ పథకాల దూరం కావు. ఇది కేవలం గణాంకాల కోసం మాత్రమే. ?జనాభా లెక్కలు కేవలం తలల లెక్క కాదు.. అవి దేశ భవిష్యత్తుకు దిక్సూచీ. ?పథకాల రూపకల్పనకు ఏ ప్రాంతంలో ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి? సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి? అనే అంశాల ఆధారంగానే కొత్త పథకాలు రూపొందిస్తారు. వాటికీ ఈ గణన ఉపయోగపడుతుంది. జనాభా నిష్పత్తిని బట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు చేపడతాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తన సత్తా, అవసరాలను చాటుకోవ డానికి ఈ ఖచ్చితమైన గణాంకాలు అవసరం. దీనిని ఒక 'పండుగలా' భావించి ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, తమ ప్రాంత అభివృద్ధికి తామే పరోక్షంగా సహకరించినట్లు అవుతుంది. అధికారులు అడిగే వివరాలను నిర్భయంగా జవాబు చెప్పండి. తద్వారా రాబోయే పదేళ్ల అభివృద్ధిలో మీరు కూడా భాగస్వాములు కావాలని ప్రజలకు' కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పవన శక్తిలో భారత్ నాలుగో స్థానంలో ఉంది




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పవన శక్తి విషయంలో భారత్ మరో మైలురాయిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో 56 గిగావాట్లకు పైగా పవన శక్తి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే 6 గిగావాట్ల పవన శక్తి అదనంగా ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. పవన శక్తిలో భారత్ నాలుగో స్థానంలో ఉందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సౌర, పవన శక్తి ముఖ్యమని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్‌తో భవిష్యత్ భద్రంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించారు.బుద్ధ పూర్ణిమ నేపథ్యంలో భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. 'శాంతి మన లోపలే మొదలవుతుందని భగవాన్ బుద్ధుడు బోధించారు. తనను తాను జయించడమే అన్నిటికంటే గొప్ప విజయమని ఆయన మనకు తెలియజేశారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, సంఘర్షణల మధ్య.. బుద్ధుని బోధనలు ఎంతో ముఖ్యమైనవిగా మారాయి. ప్రపంచం బుద్ధుని బోధనలను అనుసరించాలి' అని అన్నారుజన గణన గురించి మోదీ మాట్లాడుతూ.. 'జన గణన కేవలం ప్రభుత్వ పని మాత్రమే కాదు. ఇది మనందరి బాధ్యత. జన గణనలో మీ భాగస్వామ్యం ఎంతో కీలకం. మీరు ఇచ్చే సమాచారం పూర్తిగా సురక్షితం, గోప్యంగా ఉంచబడుతుంది. జన గణన 2027ని విజయవంతం చేద్దాం' అని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.న్యూక్లియర్ సైంటిస్టుల గురించి మోదీ మాట్లాడుతూ.. 'మన న్యూక్లియర్ సైంటిస్టులు ఒక గొప్ప విజయం ద్వారా భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ'ని సాధించింది. ఇండియన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ కోసం కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నా' అని ఆయన అన్నారు.

### మోదీ బలహీన ప్రధాని

**బేలేఘాటా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. టీఎంసీ ఎన్నికల ప్రచారానికి మద్దతుగా బేలేఘాటాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'బలహీన ప్రధాని'గా అభివర్ణించారు. పశ్చిమబెంగాల్‌లో 27 లక్షల మంది ఓటర్లను తొలగించారని ఆరోపించారు.ఎను మిమల్ని కలిసేందు" డిల్లీ నుం వచాను. నేను మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ నుంచి వచ్చాను. ఇవి మామాలు ఎన్నికలు కావు. దేశాన్ని రక్షించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు జరుగుతున్న ఎన్నికలు. బీజేపీ తమ యంత్రాంగాన్నంతా బెంగాల్‌లో మోహరించింది. ఇది బెంగాల్ అస్థిత్వం, బెంగాల్ ప్రజల గౌరవంపై జరుగుతున్న దాడి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు బెంగాల్ మొత్తం ఒకటిగా నిలిచి బీజేపీ, అమిత్‌షా, మోదీకి గట్టి గుణపాఠం చెప్పాలి.మోదీపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. 'అంతర్జాతీయ వేదికలపై కూడా ఆయన దృఢంగా మాట్లాడలేకపోతున్నారు.


## మమత, కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించారు



**బంగాల్:** బంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాడియాలో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్? షా టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. గతంలో బంగాల్‌లో మమతా బెనర్జీ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి అవలంబించాయని ఆరోపించారు. కానీ 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి సర్జికల్, ఎయిర్ స్ట్రైక్స్ లాంటి చర్యలతో ఉగ్రదాడులకు నిర్ణయాత్మకమైన సమాధానం ఇచ్చిందని అన్నారు."మమతా బెనర్జీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించేవారు. 2014లో మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చాక, ఉరీలో దాడి జరిగితే మేము సర్జికల్ స్ట్రైక్ చేశాం. పుల్వామాలో దాడి జరిగితే ఎయిర్ స్ట్రైక్ నిర్వహించాం. పహల్గాంలో దాడి చేసినప్పుడు, నేరుగా పాక్ గడ్డపైకి వెళ్లి ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల ను తుదముట్టించాం. ప్రధాని మోదీ ఈ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారు."“ప్రధాని మోదీ ఈ దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేశారు. ఇప్పుడు బంగాల్?లో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురండి. మేము చొరబాటుదారులను ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం. చొరబాటుదారుల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారని దీదీ అడుగుతున్నారు? దీదీ మీ సమయం ముగిసింది. మే 4వ తేదీన బీజేపీ ప్రభుత్వం రానుంది. బీజేపీ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, మేము ఓటర్ల జాబితా నుంచి చొరబాడుదారులను తొలగించడమే బంగాల్ నుంచి వారిని ఏరిపారేస్తాం."


## అన్నదాతలకు గుడ్ న్యూస్

### సోమవారం నుంచే ఆ కార్యక్రమం ప్రారంభం



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా (సోమవారం) నుంచి మే 23 వరకూ 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు గ్రామాలకు వెళ్లనున్నారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, అధికారులు, విద్యార్థులతో కూడిన 200 బృందాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ బృందాలు ప్రతి వారం 400 గ్రామాలకు వెళ్లి రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తాయని తుమ్మల పేర్కొన్నారు.గ్రామాల్లో పర్యటన సందర్భంగా 2.45 లక్షల మంది అన్నదాతలకు పలు అంశాలపై శిక్షణ ఇస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. యూరియా వాడకం తగ్గింపు, సమతుల్య ఎరువులు, సాగునీటి పొదుపు, సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేకంగా ఫోకస్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రైతులకు మేలు చేసేలా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న 8 రకాల వరి విత్తనాలను ఇప్పటికే గుర్తించినట్లు వెల్లడించారు. రకాల విత్తనాలను రైతులకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ వానాకాలం సీజన్‌కు ముందే విత్తనాలను జిల్లాల వారీగా రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.వీటిని అన్నదాతలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ ఏడాది తెలంగాణపై ఎల్ నినో

## ప్రజలు ఇబ్బంది పడకుండా.. పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి



**అమరావతి, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా సోమవారం లోపు పెంచాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు. (సోమవారం) సాధారణ పరిస్థితులు రావాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా ఉందని.. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలో భారీ సంఖ్యలో పెట్రోల్ బంకులు మూతపడ్డాయంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.

## ప్రతి ఊళ్లో పార్టీ జెండా ఎగురవేయండి.



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కుని ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. రేపు (ఏప్రిల్ 27న) తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని తెలిపారు.ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లకు మాత్రమే ఆహ్వానం ఉందని పార్టీ స్పష్టం చేసింది. తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలోనే ప్రవేశం ఉంటుందని, ఆహ్వానం ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని, మిగిలిన నాయకులు, కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం, మండలం, పట్టణం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఉదయాన్నే స్థానిక ప్రాంతాల్లో జెండా పండుగ ముగించుకుని, మధ్యాహ్నం 1:30 గంటల కల్లా హైదరాబాద్ చేరుకోవాలని దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రతినిధులకు సూచించారు.

సోమవారం, ఏప్రిల్ 27, 2026 | భవిష్యత్ ప్రజాపాలన తెలుగు దినపత్రిక



# వైభవంగా శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిరంలో పార్వతి బాలరాజు కళ్యాణోత్సవం



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అ రక్షిత బాలికల ఆశ్రమంలో ఆదివారం నాడు జరిగిన పార్వతీ బాలరాజుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగినట్లు ఆశ్రమ నిర్వాహకులు ఆకారపు విశ్వనాథం తెలిపారు. అరక్షిత బాలికల ఆశ్రమంలో పార్వతిగత 16 సంవత్సరాలుగా ఆశ్రమం లో ఉందని అన్నారు.రేవల్లికి చెందిన బాలరాజుతో వివాహం జరగడం శుభపరిణామం అని అన్నారు.కళ్యాణ దాతలుగా చాపల శ్రీనివాసులు,సరితా దంపతులు కళ్యాణోత్సవలో పాల్గొని వివరించారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి ఇన్చార్జి సిడిపిఓ శోభారాణి,సి.పీ.ఓ లక్ష్మణ్ రావు,సునీత పలువురు ఆధికారులు,నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ సునీంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్లు నిజాముద్దీన్,పద్మ,చంద్రకళ, కావాలి శ్రీనివాసులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కళ్యాణోత్సవంలో అల్పాహార దాతలు వాసవి ఎలక్ట్రికల్స్ సోమిశెట్టి రవికుమార్ రమాదేవి దంపతులు,వివాహ భోజన దాతలు ఉప్పల కృష్ణయ్య మర్చంట్ తీగల శ్రీనివాసులు,మంజుల దంపతులు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవంలో నిర్వహించిన సంగీత విభావరి డాక్టర్ నాగమాధురి కార్యక్రమం పలువురిని అలరించాయి. సత్యసాయి సేవా సమితి సభ్యులు వివాహ వాత్సవంలో ప్రత్యేక సేవలు అందించారు.ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు దొడ్ల నారాయణరెడ్డి,లాగిసెట్టి జగదీశ్వరయ్య, శివయ్య,దొడ్ల ఇందుమతి,ఈశ్వర్ రెడ్డి,ఆశ్రమ నిర్వాహకులు ఆకారపు కుమారస్వామి కుటుంబ సభ్యులు, నరహరి బాలస్వామి కన్వీనర్ బాలరాజ్,జిల్లా బాల సంరక్షణ అధికారి శ్రీశైలం,సుదర్శన్, కల్పన,వివిధ ప్రాంతాల నుండి వెయ్యి మంది ప్రజలు హాజరయ్యారు. కళ్యాణోత్సవం అనంతరం పాల్గొన్న ప్రజలందరికీ ప్రత్యేకంగా అన్న ప్రసాద పంపిణీ చేశారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 26:**
ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం, కులదేవత శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, కాల్వ సుజాత పాలకుర్తి యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం యువజన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు
ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య బాంధవులు మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కులస్తులకు పెద్దపీట వేశారని ఎన్నడూ,ఏ ప్రభుత్వం లో లేని విధంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.

# ప్రొద్దుటూరులో జోరుగా కబడ్డీ పోటీలు -- రెండో రోజు సందడి

**- క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించిన కవేలి రాంరెడ్డి**



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 26 భవిషత్ ప్రజా పాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో నవచైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ రెండో రోజుకూడా ఉత్సాహంగా కొనసాగింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో జరుగుతున్న ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు తరలివచ్చి పోటీపడుతున్నారు. గ్రామంలో క్రీడా వాతావరణం నెలకొల్పుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా ఈ పోటీలు సాగుతున్నాయి.రెండో రోజు సందర్భంగా ప్రొద్దుటూరు మాజీ వార్డు సభ్యుడు కవేలి రాంరెడ్డి క్రీడాకారులు, క్రీడాభిమానుల కోసం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అభినందించిన శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి స్వయంగా క్రీడాకారులకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత స్థాయిలో రాణించగలరని సూచించారు. నవచైతన్య యూత్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు.మాజీ వార్డు సభ్యుడు కవేలి రాంరెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామీణ యువతకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ, ఉప సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మేకల రఘుపతి రెడ్డి, రమణారెడ్డి, మాణిక్యం, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వీకులు అనుసరించిన నార్మల్ డెలివరీ మన సంప్రదాయం -- మన సంస్కృతి




**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్:** హై రిస్క్ ఫోర్సెప్స్ నార్మల్ డెలివరీ -- విజయవంతం అమ్రాబాద్ మండలం, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన లత గారు (భర్త: సబావత్ జాను) హై రిస్క్ పరిస్థితుల్లో అచ్చంపేట కేర్ హాస్పిటల్‌కు చేరుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్య బృందం సమర్థవంతంగా చికిత్స అందించి, ఫోర్సెప్స్ సహాయంతో సురక్షితమైన నార్మల్ డెలివరీ విజయవంతంగా పూర్తి చేసింది. తల్లి మరియు శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు.మరోసారి అచ్చంపేట కేర్ హాస్పిటల్ నిరూపించింది --- నార్మల్ డెలివరీ కోసం సరైన ఎంపిక ఇదే. సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీని ప్రోత్సహించడం ఆరోగ్యానికి మంచిది.అని తెలిపారు.

# ఆమనగల్లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

**- ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు తప్పక అమలు**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.హైదరాబాదు నుంచి శ్రీశైలం వెళ్తున్న సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసినందుకు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విపక్షాల కుట్రలను ఎండగట్టాలని సూచించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచినట్లు మంత్రి తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు కల్వకుర్తి డిపోకు అదనంగా 20 కొత్త బస్సులు కేటాయించినట్లు చెప్పారు.అలాగే బీసీ సంక్షేమ శాఖ నుంచి కల్వకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, మైసిగండి మైసమ్మ దేవాలయం వద్ద ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, నాయకులు శ్రీకాంత్, ఖరీదు, సురేష్, అలీమ్ పాల్గొన్నారు.

# భక్తులకు ఘన సన్మానం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
దాదునగర్‌లో కన్యక పరమేశ్వరి అమ్మవారి దర్శనంభక్తుల రద్దీ మధ్య ఘనంగా పూజా కార్యక్రమాలునగరంలోని దాదు నగర్‌లో వెలసిన కన్యక పరమేశ్వరి అమ్మవారిని ఈరోజు భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. కొందరు ప్రత్యేకంగా అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించగా, మరికొందరు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కళకళలాడింది.పూజా కార్యక్రమాల్లో భాగంగా పండితులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక హోమాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాట్లు సముచితంగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంది.భక్తులు మాట్లాడుతూ, కన్యక పరమేశ్వరి అమ్మవారి దర్శనం వల్ల మనసుకు ప్రశాంతత లభించిందని, తమ కుటుంబానికి శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రార్థించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టి రద్దీని నియంత్రించారు. మొత్తం కార్యక్రమం భక్తి భావంతో, శాంతియుతంగా కొనసాగింది.

# మైదానం ఏరియా గిరిజనులకు న్యాయం చేయాలి ... రిజర్వేషన్లలో వాటా కల్పించాలని వినతి



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** తెలంగాణ రాష్ట్రంలో ప్లెయిన్ ఏరియా (మైదానం ప్రాంతం) గిరిజనులకు శాసనసభ, పార్లమెంట్ స్థాయిలో తగిన రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన సంఘాలు బలంగా డిమాండ్ చేశాయి. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి మరియు ప్రభుత్వ కార్యదర్శి (ఎన్నికలు) సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్‌కు గిరిజన నేతలు వినతిపత్రం సమర్పించారు.మాజీ ఎంపీ, మాజీ మంత్రి, బంజారా భారత్ ఫౌండర్ అధ్యక్షులు ధరావత్ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు సీతారాం నాయక్, బంజారా భారత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్, విస్లావత్ విద్యావంతుల మేధావి సమూహం అధ్యక్షులు రామావత్ బోనా నాయక్, రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణలో గిరిజనుల మొత్తం జనాభా సుమారు 10.45 శాతం ఉండగా, అందులో దాదాపు 70 శాతం మంది ప్లెయిన్ ఏరియాల్లోనే నివసిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ శాసనసభ, పార్లమెంట్ స్థాయిలో రిజర్వేషన్లు ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడం వల్ల మైదానం గిరిజనులు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల్లో నివసిస్తున్న గిరిజనులు శాసనసంస్థల్లో ప్రవేశించలేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు, జనాభా విభజన వంటి అంశాలు కూడా ఈ పరిస్థితికి కారణమయ్యాయని ఆరోపించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కు ప్రతి పౌరుడికి వర్తిస్తుందని, ప్లెయిన్ ఏరియా గిరిజనులకు రిజర్వేషన్లు లేకపోవడం ఆ హక్కుకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాబోయే డిలిమిటేషన్ ప్రక్రియలో గిరిజనుల జనాభా నిష్పత్తిని పరిగణలోకి తీసుకుని శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ విషయంపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని, దశాబ్దాలుగా కొనసాగుతున్న అన్యాయానికి ముగింపు పలకాలని గిరిజన నేతలు విజ్ఞప్తి చేశారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** లక్నారం గ్రామానికి చెందిన వేముగంటి దుడుమయ్య వయస్సు 58 సంవత్సరములు కులం చాకలి నిన్న తన వ్యవసాయ పొలం వద్ద గల కెనాల్ కాల్వలో గల వ్యవసాయ మోటారు తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తన కుడి చేయికి మరియు ఎదపైన తగిలి అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుడి భార్య అయిన మడేలమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు, పొలంలో రైతులు కరెంట్ వైర్లు చూసి మోటార్ లు వేయాలని, రాబోయే వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెల్కపల్లి ఎస్సై నరేష్ తెలిపారు,

# అల్మాస్‌గూడలో షిరిడి సాయినాథ దేవాలయం ప్రారంభం

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిహెచ్‌ఎంసి నాదర్‌గుల్ డివిజన్, అల్మాస్‌గూడ గ్రామం తిరుమల నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయినాథ దేవాలయాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు.
ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి హారతులు ఇచ్చారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేవాలయాలు సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ దేవాలయం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధల నడుమ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రధాన అర్చకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో కుటుంబ సమేతంగా పాల్గొన్న వి. జగదీశ్వర్ గౌడ్.



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి, శేరిలింగంపల్లి.** శ్రీవారి కల్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్సీ ఉష, ఎమ్మెస్ ప్రభాకర్ రావు. ఈ శ్రీవారి కల్యాణం మహోత్సవంలో నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు జగదీశ్వర్ గౌడ్. కార్యక్రమ నిర్వాహకులు జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ఈనెల 28న సీఎం ఇంటికి ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర




**హనుమకొండ చౌరస్తా :** పెండింగ్ స్కాలర్‌షిప్స్??, ఫీజు రీయింబర్స్??మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కేయూ గేట్ వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈనెల 28న నారాయణగూడలోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నివాసం (వరకు భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్‌గౌడ్, జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్??మెంట్, స్కాలర్‌షిప్? విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వేలాది మంది విద్యార్థులకు రావాల్సిన ఆర్థిక సహాయం సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉండటం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు బకాయిల కారణంగా అనేక కాలేజీలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని, దీంతో పైచదువులు, ఉద్యోగావకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల నుంచి విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భానుప్రసాద్, శ్రీపతి వినయ్, కేయూ అధ్యక్షుడు కొమ్ము సాయి, కార్యదర్శి నితిన్, నాయకులు రమ్య, ప్రవళిక పాల్గొన్నారు.

# మైసిగండిలో వివాహ వేడుక ఘనంగా వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్





**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన రంగారెడ్డి జిల్లా**
కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్లం చెన్న కుమార్తె ప్రియాంక (శిరీష) వివాహం సంతోష్‌తో ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి వద్ద ఎంజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో నాయకులు, బంధువులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి భాయ్ దూదు చౌహాన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ... కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు ఆనందంగా, ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ బంధాలు మరింత బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవా సంఘం రాష్ట్ర మీడియా అధ్యక్షుడు, జర్నలిస్ట్ పద్మ సింగ్, చిన్నారి అదిరా చౌహాన్, బిందు పృధ్వీరాజ్ చౌహాన్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు, స్థానిక నాయకులు, అధికారులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించ బడింది. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో నిర్వాహకుల కృషి ప్రశంసనీయమని పలువురు అధికారులు సిబ్బంది కుటుంబ సభ్యులు మిత్రులు బంధువులు స్నేహితులు పెద్దలు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ లో ఆల్ ఇండియా బంజారా మహాసభ ఘనంగా

**- ఎస్టీ హోదా కోసం ఏకగ్రీవ డిమాండ్**





**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బంజారా మహాసభ ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బంజారా సమాజానికి చెందిన ప్రముఖ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై రిజర్వేషన్లు, సామాజిక హక్కులపై విస్తృతంగా చర్చించారు. ఈ మహాసభలో ప్రధానంగా బంజారా సమాజానికి దేశవ్యాప్తంగా ఎస్టీ హోదా కల్పించాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో బంజారాలను వేర్వేరు రిజర్వేషన్ వర్గాల్లో చేర్చడం వల్ల సమాజానికి సమాన ప్రయోజనాలు అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన విధానం అవలంబిస్తూ బంజారా సమాజాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాబోయే కుల గణనలో బంజారా సమాజానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని సభ తీర్మానించింది. దీని ద్వారా జనాభా, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన డేటా లభిస్తుందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినప్పటికీ బంజారా సమాజానికి తగిన గుర్తింపు దక్కలేదని పలువురు నాయకులు విమర్శించారు. ఎస్టీ హోదా కల్పించడం ద్వారా విద్య, ఉపాధి రంగాల్లో కొత్త అవకాశాలు కలుగుతాయని, సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో బంజారా భారత్ ఫౌండర్ అధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధరావత్ రవీంద్ర నాయక్, బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విశ్లావత్, ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, బంజారా భారత్ తెలంగాణ స్థాపక అధ్యక్షుడు ధరావత్ రవీంద్ర నాయక్, ఆల్ ఇండియా ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఎస్.పి. సింగ్, తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు వి.లింగం నాయక్, కృష్ణ నాయక్, వికారాబాద్ జిల్లా చైర్మన్ శివరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ నాయకుల భాగస్వామ్యం మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా బంజారా సమాజ హక్కుల సాధన కోసం ఐక్యంగా, శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగించాలని నాయకులు నిర్ణయించారు. ఎస్టీ హోదా సాధించే వరకు తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సిబ్బంది పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
వాటర్‌మన్ లక్మయ్యకు స్లాబ్ పనులు ప్రారంభం ... సర్పంచ్ ప్రవీణ్ హాజరుకోళ్ళపడకల్: గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న వాటర్‌మన్ గుడిసె లక్మయ్యకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇంటి స్లాబ్ పనులను ప్రారంభిస్తూ ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ హాజరై స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల గృహ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాటర్‌మన్‌గా గ్రామానికి సేవలందిస్తున్న లక్మయ్యకు ఇల్లు నిర్మాణం జరగడం ఆనందకరమని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తాయని తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో, సమయానికి పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లక్మయ్య కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జలపల్లిలో మరాఠా భవన్ ఘన ప్రారంభం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో వైభవంగా ప్రారంభోత్సవం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జలపల్లి మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన మరాఠా భవన్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. భారీ సంఖ్యలో ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) హాజరై భవన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మరాఠా భవన్ స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రబిందువుగా మారుతుందని తెలిపారు. వివాహాలు, సమావేశాలు, సంఘ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి కమ్యూనిటీ భవనాలు సమాజంలో ఐక్యత, సౌహార్దాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు గుడ్ న్యూస్.. ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 26 : తెలంగాణలోని బలహీన వర్గాల మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళకు శుభవార్త చెబుతూ.. ఒక భారీ స్వయం ఉపాధి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనే లక్ష్యంతో.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 మంది మహిళలకు 100 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. నైపుణ్యం కలిగిన బీసీ మహిళలకు టైలరింగ్ ఆధారిత స్వయం ఉపాధి కల్పించి, వారి ఉత్పాదకతను పెంచి, టైలరింగ్ వ్యాపార అవకాశాలను విస్తరించుకునేందుకు, స్వయం సమృద్ధిగల పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆటోమేటిక్ కుట్టు యంత్రాలను సరఫరా చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళలు స్వయం ఉపాధిని పొంది, ఆర్థికంగా స్థిరపడే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ పథకం అమలు కోసం త్వరలోనే నోటిఫికేషన్



విడుదల చేసి, అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి పొన్నం ట్విట్టర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎంపిక ప్రక్రియ మొత్తం జిల్లా కలెక్టర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా జరగనుందని చెప్పారు. కేవలం కుట్టు మిషన్ల పంపిణీకే పరిమితం కాకుండా.. మహిళలకు అవసరమైన ఇతర వనరులను కూడా సమకూర్చడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నియోజకవర్గానికి 1000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం ద్వారా ప్రతి ప్రాంతంలోనూ మహిళా సాధికారతకు బలమైన పునాది పడనుందని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ఈ పథకాన్ని కేవలం కుట్టు మిషన్ల పంపిణీగా మాత్రమే చూడటం లేదని..దాంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా వివిధ వృత్తుల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలకు అవసరమైతే ఆధునిక డిజైనింగ్, కుట్టు పనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా శాఖా పరంగా చర్యలు తీసుకోనున్నట్లు కీలక ప్రకటన చేశారు. కాగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిరుపేద, బలహీన వర్గాల మహిళలకు ఒక భరోసా లభించినట్లయింది. ఇంటి దగ్గరే ఉంటూ ఆదాయాన్ని గడించే మార్గం సుగమం కావడంతో మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు ఈ పథకం ఒక వరంగా మారనుంది. మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం వేసిన ఈ అడుగు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 26: గుట్కా, పాన్ మసాలా, ఖైనీ, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు నిచ్చారు. మాదకద్రవ్యాల వాడకం హానికరమని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఆది వారం రాయదుర్గంలోని సత్య నాలెడ్జ్ పార్క్ వద్ద గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటి క్యాన్సర్ అవగాహన మరా థాన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మంత్రి శ్రీధర్ బాబు.. 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల దేశంలో నోటి క్యాన్సర్ కేసులు ప్రమాదకరంగా పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. మరోవైపు సైబరాబాద్ సీపీ రమేశ్ 5కే రన్‌ను ప్రారంభించి, శాంతిభద్రతల పరిరక్షణతో పాటూ సామాజిక బాధ్యతగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. అలాగే డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు 2కే రన్‌ను ప్రారంభించి, క్యాన్సర్ రహిత సమాజం కోసం వైద్యులు, పౌరులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.


# జనగణనలో పాల్గొనాలంటూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ గవర్నర్ పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 26: జనగణన కీలకమైన జాతీయ కార్యక్రమం అని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభివర్ణించారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో జనగణన-2027 స్వీయ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగణన అనేది ప్రణాళిక, సుపరిపాలన, వనరుల పంపిణీకి పునాది అని పేర్కొన్నారు. కచ్చితమైన సమాచారం, లక్షిత సంక్షేమ పథకాల రూపకల్పనలో.. దేశ పురోగతి అంచనాలో ఈ జనగణన కీలకమని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డిన తర్వాత జరుగుతున్న తొలి జనగణన ఇది అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా గుర్తు చేశారు. స్వీయ గణన ప్రగతిశీలమైన వ్యవస్థకు అదర్శమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు. ఈ జనగణనలో అంతా పాల్గొనాలని సందర్భంగా ప్రజలకు గవర్నర్ పిలుపునిచ్చారు..

# ఛీటింగ్ కేసులో సినీ నటి అషు రెడ్డి - పెళ్లి పేరిట రూ.9.35 కోట్లు మోసం చేసిందని ఫిర్యాదు

హైదరాబాద్: ఓ యువకుడిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు వాయిదాలు వేస్తూ రూ.9.35 కోట్లు తీసుకుందన్న ఆరోపణలపై తాజాగా సినీ నటి అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ షేక్‌పేట్ వాసి యెనుముల సత్యనారాయణ కుమారుడు వై.వి. ధర్మేంద్ర లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. 2018లో ఇండియాకు వచ్చిన సమయంలో అతనికి అషు రెడ్డి అలియాస్ వెంకట అశ్విని రెడ్డి కొయ్యి పరిచయమైంది. అవసరాల పేరిట డబ్బులు అడగటం : ఆమె అమెరికాలో చదువు పూర్తి చేసి సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలిపింది. పరిచయమైన కొద్ది రోజుల్లోనే తనను ప్రేమిస్తున్నానని పెళ్లి



చేసుకుందామని తన కుమారుడు ధర్మేంద్రను నమ్మించిందని.. ఆ తర్వాత ఆర్థిక అవసరాల పేరుతో డబ్బులు అడగటం ప్రారంభించిందని సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా కారు, బంగారం, ఆస్తులు కొనుగోలు చేయించుకుని అవన్నీ ఆమె పేరిటే రిజిస్ట్రేషన్? చేయించుకుందని వారు తెలిపారు. ఆ తర్వాత అషురెడ్డి కుటుంబ సభ్యులు ధర్మేంద్రను కలిసి సంబంధాన్ని ఓకే చేస్తున్నామంటూ పండితుడిని పిలిపించి హడావుడి చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు : తరువాత అషు రెడ్డి మాత్రం ముఖం చాటేసి, పలుమార్లు అడిగినా పెళ్లికి నిరాకరించిందని, 2025 వరకు ఆమె తన కుమారుడి నుంచి రూ.9.35 కోట్ల విలువ చేసే నగదు, బంగారం సుమారు 5 కిలోలు, ఫ్లాట్?లు, వాహనాలు కొనుగోలు చేయించుకుందని, అంతేకాకుండా అదనంగా ఆమె సోదరి కూడా రూ.50 లక్షలు తీసుకుందని ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీఎస్ పోలీసులు అషురెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు ధర్మేంద్ర నుంచి అషు రెడ్డి ఏ రూపంలో డబ్బులు తీసుకుంది బ్యాంకు లావాదేవీలు ఉన్నాయా లేదా వస్తువుల రూపంలో తీసుకున్నారా? అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. సోషల్ మీడియాలో స్పందించిన అషు రెడ్డి : తనపై వచ్చిన ఆరోపణలపై నటి అషు రెడ్డి తాజాగా స్పందించారు. తన ప్రమేయం లేకుండా తన గురించి వార్తలు రాసినా, తప్పుడు ప్రచారం చేసినా లీగల్ యాక్షన్ తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు సోషల్? మీడియాలో పోస్టులో పెట్టారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి.. కవితకు లేదు

హైదరాబాద్, ఏప్రిల్ 26: సీఎం రేవంత్ రెడ్డి కర్కోటకుడు, రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన సాగుతుందంటూ టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలంటూ కవితను ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ప్రజల్లోకి వెళ్లాలని ఆమెకు సూచించారు. శనివారం మేడ్చల్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన సందర్భంగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్య పై ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఎంపీ మల్లు రవి స్పందించారు. విమర్శించే హక్కు కవితకు లేదు..తెలంగాణలో రామ రాజ్యం నడుస్తుంటే కవితకు ఏ రకంగా హిట్లర్ రాజ్యం కనిపిస్తుందంటూ మల్లు రవి సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ రాజ్యం నడుస్తుందో.. కవిత సభకు హాజరైన ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. కొత్త పార్టీ పెట్టుకునే హక్కు కవితకు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తండ్రి, బిడ్డలు ఏమైనా మాట్లాడుకోవచ్చునని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డిని.. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కవితకు లేదన్నారు. అందుకే బీఆర్ఎస్ నుంచి



బయటకొచ్చింది..బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీల్లో కవిత 10 ఏళ్లు కీలక పదవులు అనుభవించిందని కాంగ్రెస్ ఎంపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవిత అరెస్టయి జైలుకు వెళ్లినప్పుడు బీఆర్ఎస్ సరిగ్గా స్పందించలేదన్నారు. అందుకే ఆ పార్టీ నుంచి ఆమె బయటకు వచ్చిందని కుండబద్దలు కొట్టారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎందుకు కల్పించలేదని ఆయన కవితను సూటిగా ప్రశ్నించారు. తాము ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. కేసీఆర్‌ను కవిత ఎందుకు ప్రశ్నించ లేదు.. ప్రజలకు మీరు ముక్క బియ్యం ఇచ్చారు.. కానీ తాము సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేబినెట్‌లో మహిళలకు ఎందుకు చోటు కల్పించలేదని మీ తండ్రి కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలే దంటూ కవితను ఈ సందర్భం గా ఆయన నిలదీశారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకుపోయారని మల్లు రవి మండిపడ్డారు. వారిద్దరికీ నోటీసులు ఇస్తాం.రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా హరిప్రసాద్, కృష్ణ కిశోర్ పని చేశారంటూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి ఫిర్యాదు చేశారని మల్లు రవి తెలిపారు. ఈ నేపథ్యంలో హరిప్రసాద్, కృష్ణ కిశోర్‌కు నోటీసులు ఇచ్చామన్నారు. తాను అమెరికాలో ఉన్నానని కృష్ణ కిషోర్ చెప్పారని.. తన ఇంట్లో ఫంక్షన్ ఉందని హరిప్రసాద్ లేఖ రాశారని ఎంపీ మల్లు రవి చెప్పారు. 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని వారిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంది..బాధ్యత గల పదవుల్లో ఉన్న వ్యక్తులు పార్టీకి ఇబ్బంది కలిగే విధంగా మీడియాలో మాట్లాడుతున్నారని ఎంపీ మల్లు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పార్టీకి నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఇబ్బంది కలిగితే. ఎవరికైనా ఇబ్బంది కలిగితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ నేతలు, కేడర్‌కు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా ఇబ్బంది ఎదురైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు అన్నీ పరిష్కరించామని ఆయన గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో కార్మికులకు అన్యాయం జరగనీయమన్నారు. ఆర్టీసీ సమ్మెలో కార్మికుడు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం దురదృష్టకరమని టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్, ఎంపీ మల్లు రవి చెప్పారు.

# మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకోవడం సిగ్గుచేటు

ఆదిలాబాద్: మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్నామని కాంగ్రెస్, ఇతర ప్రతి పక్షాలు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. అవగాహన లేకపోవడం వల్లే మహిళలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఈ విషయానికి సంబంధించి రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు అయ్యేలా బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన హామీలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేస్తారని రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీజేపీ వెనకడుగు వేయదని అన్నారు. అలాగే, ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై రేపు జరగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అంశంపై సీబీఐకి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు వెల్లడించాలని ఆయన కోరారు.



# తెలంగాణలో తొలిసారి జనాభా లెక్కలు - ప్రారంభమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారి చేపట్టిన జనగణన రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచే ప్రారంభమైంది. మొదటి దశలో భాగంగా స్వీయగణన చేపడుతున్న అధికారులు ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ౦వ.ఐవఅ-౦బ౦.ద్రశీజ.ఱఅ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. స్వీయగణన తప్పనిసరి కాదని ఇదొక ఆప్షన్ మాత్రమే అని అధికారులు పేర్కొన్నారు. దేశంలో మొదటిసారి జరిగే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. నమోదు చేసుకున్న గవర్నర్, మంత్రి : జనగణనలో భాగంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా స్వీయగణనకు నమోదు చేసుకొని తన వివరాలు ఎంటర్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారుల సమక్షంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్నారు. ప్రజలంతా ఇలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. జనగణనలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉండేలా సెల్ఫ్ ఎన్యూమరేషన్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. స్వీయ ధ్రువీకరణలో 33 ప్రశ్నలు : 16 ఏళ్ల తర్వాత దేశంలోని ఆయా రాష్ట్రాల్లో జనగణన జరుగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మొదటి సారి జనాభా లెక్కల సేకరణను అధికారులు ప్రారంభించారు. 2 దశల్లో జరిగే జనగణనలోని మొదటి దశలోని స్వీయ ధ్రువీకరణ నేటి నుంచే ప్రారంభమైంది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం అధికారులు రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. వచ్చే నెల 10 వరకు జరిగే స్వీయ ధ్రువీకరణలో 33 ప్రశ్నలు ఉంటాయని జనగణన డైరెక్టర్ హోలికేరి తెలిపారు.

# 'వామపక్షాలు టీడీపీతో కాకుండా.. ప్రజారాజ్యంతో పొత్తు పెట్టుకొని ఉంటే.. రాష్ట్ర రాజకీయాలే మారిపోయేవి'

హైదరాబాద్ :తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వ కుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర సేన పేరిట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసి ందే. బీఆర్ఎస్ పాత పేరు టీఆర్ఎస్ కలిసొచ్చేలా.. కవిత తన పార్టీకి ఈ పేరు పెట్టారు. తద్వారా టీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు తానే వారసురాలినని చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కవిత పార్టీ గురించి విశ్లేషించే క్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ రాజ కీయ పార్టీ విజయంతం కావడానికి కొన్ని లక్షణాలు తప్పనిసరిగా ఉండాలని నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. పార్టీకి బలమైన, చరిష్మా కలిగిన నాయకత్వం ఉండాలన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. క్షేత్రస్థాయిలో నిర్మాణం కూడా బలంగా ఉండాలన్నారు. పార్టీ ఏర్పాటుకు బలమైన కారణాలు ఉండాలని.. ఇతర పార్టీలు చేస్తున్న పనులు చేస్తూనే, అవి చేయలేని పనులు కూడా చేయాలన్నారు. అలాగే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి



ఉంటుందన్నారు. ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన కచ్చితంగా సక్సెస్ అవుతారని చెప్పలేమని.. కానీ ఈ లక్షణాలు అవసరమన్నారు. ఇంకా చాలా అంశాలు ప్రభావితం చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ, జాతీయ రాజకీయాల గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ఇవ్వాలనే నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాలో కనుమరుగైంది. ఇవ్వాల్సిన టైంలో రాష్ట్రం ఇవ్వకపోవడంతో తెలంగాణలోనూ నష్టపోయింది. తెలంగాణలో అధికారంలోకి రావడా నికి కాంగ్రెస్‌కు పదేళ్లు పట్టింది" అన్నారు. "యూపీఏ-1 హయాంలో ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, విద్య హక్కు చట్టం, గృహ హింస చట్టం లాంటి అనేక ప్రజా అనుకూల చట్టాలను కాంగ్రెస్ పార్టీ తేవడంలో కీలక పాత్ర పోషించాయి. ఇవన్నీ కాంగ్రెస్ పట్ల, యూపీఏ పట్ల ప్రజల్లో సానుకూలత పెంచాయి. అయితే ప్రజలకు సంబంధం లేని అమెరికాతో అణు ఒప్పందాన్ని వ్యతిరేకించి యూపీఏకు మద్దతు ఉపసంహరించుకున్నాయి. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. వామపక్షాలకు తక్కువ సీట్లు వచ్చాయి. 2008 తర్వాత వామపక్షాల గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. మళ్లీ ఇంత వరకూ ఆ పార్టీలు కోలుకోలేకపోయాయి" అని ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషించారు. "2009లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వామపక్షాల ముందు ప్రజారాజ్యం పార్టీతో లేదా టీడీపీతో పొత్తు పెట్టుకునే ఆప్షన్ ఉంది. కానీ లెఫ్ట్ పార్టీలు ప్రజారాజ్యాన్ని కాదని టీడీపీతో పొత్తుపెట్టుకున్నాయి. అయితే టీడీపీ ఓటర్లు వామపక్షాలను నమ్మలేదు. వామపక్షాల ఓటర్లు టీడీపీని నమ్మలేదు. దీంతో ఇద్దరూ మునిగారు. 2009లో గనుక లెఫ్ట్ పార్టీలు ప్రజారాజ్యంతో పొత్తు పెట్టుకొని ఉంటే.. అసలు కాంగ్రెస్ సొంతంగా అధికారంలోకి వచ్చేది కాదు. రాష్ట్ర రాజకీయాలే మారిపోయేవి. నిర్ణయాలు, అనుసరించే ఎత్తుగడలు, ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకున్నారనే అనేక అంశాలు రాజకీయ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి" అని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. కవిత ఇచ్చిన ఒక ఉపన్యాసంతోనే ఆమె రాజకీయ పార్టీ భవిష్యత్తును అంచనా వేయలేమన్న నాగేశ్వర్.. తాను మారిన టీఆర్ఎస్‌కు దూరం అయ్యాను కానీ టీఆర్ఎస్ లెగసీకి కాదని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. ఆమె పార్టీ భవిష్యత్తు గురించి అప్పుడే ఒక నిర్ణయానికి రాలేమన్నారు.

# డిజిటల్ జనగణనపై విజయవాడ, మార్కాపురంలో 5కె రన్




**విజయవాడ, మార్కాపురం ఏప్రిల్ 26 :** భారతదేశ చరిత్రలో తొలిసారిగా నిర్వహిస్తున్న డిజి టల్ జనగణన ) ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకా రం చుట్టింది. ముఖ్యంగా సెన్సస్ సెల్ఫ్ ఎన్యుమరేషన్(స్వీయ జనగణన) ఆప్షన్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. (ఆదివారం) ఉదయం విజయవాడ, ప్రకాశం జిల్లా మార్కాపురంలో భారీ స్థాయిలో 5కె రన్ కార్యక్రమాలు జరిగాయి. ప్రకాశం జిల్లా మార్కాపురంలో కూడా స్వీయ జనగణన ప్రచారం జోరుగా సాగింది. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిసి 5కె రన్‌ను ప్రారంభించారు. ఈ రన్ పట్టణంలోని సప్తగిరి లాడ్జి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉత్సాహంగా సాగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సహా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'డిజిటల్ జనగణన' విజయవంతం చేయాలని నినాదాలు చేశారు.పారదర్శకతకు 'డిజిటల్ జనగణన' నాంది: జేసీ ఇలక్కియావిజయవాడలో నిర్వహించిన 5కె రన్‌ను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ జనగణన ప్రాముఖ్యాన్ని వివరించారు. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చి ప్రతి ప్రశ్నా అడగటానికి చాలా సమయం పడుతుందని.. అదే ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకుంటే సమయం ఆదా అవుతుందని వెల్లడించారు. స్వీయ నమోదు పూర్తిచేసిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని.. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీని చూపిస్తే సరిపోతుందని తెలిపారు. డిజిటల్ పద్ధతిలో నమోదు చేయడం వల్ల డేటా విశ్వసనీయత పెరగడంతో పాటు ప్రక్రియలో పూర్తి ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని వివరించారు.

# 'తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా' - అనంతబాబు రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే నిజాలు

**అమరావతి, ఏప్రిల్ 26:** తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తానని డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు బెదిరి ంచారని రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. సాక్షు లకు డబ్బులిచ్చి తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలని కుట్ర పన్నా రని పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేశారు. అనంతబాబును అరెస్టు చేయక ంటే పారిపోయే అవకాశం ఉందని వెల్లడించారు.'తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా' - అనంతబాబు రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే నిజాలు )దళిత యువకుడు, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు వీడియో కాల్ చేసి మరీ బెదిరించారని రిమాండ్ రిపో ర్టులో పోలీసులు తెలిపారు. కోర్టులో తప్పుడు సాక్ష్యం చెప్పకుంటే చంపి శవాలను మాయం చేస్తానని భయపెట్టినట్లు వెల్లడించారు. సాక్షుల కు రూ.లక్ష చొప్పున ఇచ్చి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు వారి నుంచి ఖాళీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారని వివరించారు. కోర్టులో తమకు అనుకూలంగా మాట్లాడకపోతే



ఈ పత్రాలను అడ్డుపెట్టుకుని వారిని వేధించేందుకు కుట్ర పన్నారని పేర్కొన్నారు. అనంతబాబు అనుచరులు కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్, మాగంటి రాంబాబు సాక్షులను ఓ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లి బేరసారాలు నడిపారని తెలిపారు. దీని వెనుక ప్రధాన కుట్రదారు ఎమ్మెల్సీ అనంతబాబేనని పోలీసులు తేల్చారు.హత్య కేసులో సాక్షులకు లంచమిచ్చి : నిందితుడు అనంతబాబు సర్పవరం పోలీస స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో విచారణకు అంతరాయం కలిగించి, కీలక సాక్షులను భయపెట్టడం ద్వారా నేరానికి పాల్పడ్డారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు. తద్వారా హత్య కేసులో కోర్టు విధించిన షరతులను ఉల్లంఘించారని తెలిపారు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో అనంతబాబు ప్రధాన సూత్రధారి అని వెల్లడైందనాఉల్లంఘించారని తెలిపారు. ఇప్పటి వరకు ్నరు. హత్య కేసులో సాక్షు లకు లంచమిచ్చి, తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలనే పన్నాగం ప్రాథమికంగా రుజువైందని పేర్కొన్నారు. సహ నిందితుల వాంగ్మూలాలు ఏ1 పాత్రను బలపరుస్తున్నాయని స్పష్టం చేశారు.నిందితునికి గతంలో నేర చరిత్ర : అరెస్టు నుంచి తప్పించుకుని 4 రోజులపాటు పరారవ్వడం కూడా ఆయనలోని నేరభావనను ప్రతిబింబిస్తో ందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొ న్నారు. అనంతబా బును అవకాశాలున్నాయని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని తెలిపారు. ఫిర్యాదు దారు కుటుంబసభ్యుల భద్రతకు నిరంతరం ముప్పు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితుని కి గతంలో నేర చరిత్ర ఉందని రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు.న్యాయం జరిగే అవకాశం ఉండదు : ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని మరికొంతమంది ముఖ్య సాక్షులను విచారించాల్సి ఉందన్నారు. పరారీలో ఉన్న కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్‌ను అరెస్టు చేయాలని తెలిపారు. ఈ కేసుకు ప్రాసిక్యూషన్ సాక్షులున్నారని వెల్లడించారు. వారి విషయంలో ఏ మాత్రం జోక్యం చేసుకున్నా బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం ఉండదని తెలిపారు.

# పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు - నిల్వలు ఉన్న చోటకు జనం పరుగులు

**అమరావతి, ఏప్రిల్ 26:** ఎక్కడ చూసినా 'నో స్టాక్' బోర్డులు! స్టాక్ ఉన్న చోట వాహనాల బారులు.!. ఇదీ ప్రస్తుతం రాష్ట్ర ంలోని చాలా చోట్ల పెట్రోల్ బంకుల వద్ద పరిస్థి తి! చమురు కొరత జనానికి చుక్కలు చూపి స్తోంది. పనులన్నీ మానుకుని ఇంధనం కోసం బంకుల వైపు పరుగులు తీసేలా చేస్తోంది. గం టల తరబడి అక్కడే పడిగాపులు కాసేలా చేస్తో ంది. అయినా దొరుకుతుందనే నమ్మకం లేదు. స్టాక్ అయిపోయిందని నిర్వాహకులు చెప్పడం తో చాలా మంది హతాశులై ఇళ్లకు తిరిగి వెళు న్నారు.రాష్ట్రంలోని పలుచోట్ల పెట్రోల్, డీజిల్ కొరత అధికమైంది. శుక్రవారం రాత్రి మొదలైన ఈ సమస్య శనివారం, నేడు(ఆదివారం) మరి ంత తీవ్రమైంది. చాలా మంది అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేయడంతో నిల్వల తగ్గిపోతున్నాయి. పలుచోట్ల పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ముల్లో డీజిల్ కొని తీసుకెళ్తున్నారు. దీంతో బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఉన్నచోట జనం బారులు తీరుతున్నారు. వరి కోత యంత్రాలు, ఆక్వా సాగులో ఏరియేటర్లకు డీజిల్ కావాలంటూ రైతులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు.

మార్కాపురం జిల్లాలో డీజిల్, పెట్రోల్ లేక జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం ప్రాంతాల్లోని చాలా బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టేశారు. దీంతో స్టాక్ ఉన్న బంకుల వద్ద వాహనాలు వరుస కట్టాయి. మార్కాపురంలో అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో నడుస్తు న్న బంకు వద్ద బైక్‌లు క్యూ కట్టాయి. రాత్రి పది దాటినా రద్దీ కొనసాగింది. మళ్లీ దొరుకుతుందో లేదోనని ట్యాంక్ ఫుల్ చేయాలంటూ ద్విచక్ర వాహనదారులు నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు.ఉదయం నుంచి నో స్టాక్ బోర్డులు : కర్నూలులో శనివారం ఉదయం నుంచి నో



స్టాక్ బోర్డులు దర్శనమివ్వగా రాత్రికి కొన్నింటిలో స్టాక్ వచ్చింది. దీంతో వాహనదారులు బంకులకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చాలా మంది బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలు తీసుకొచ్చారు. మరికొందరైతే మినరల్ వాటర్ క్యాన్‌లు కూడా తీసుకొచ్చి వాటిలో చమురు నింపుకున్నారు. వాహనదారులతో పాటు బాటిళ్లు తీసుకొచ్చిన వారు మరో క్యూ కట్టారు.కడప జిల్లావ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి పెట్రోల్, డీజిల్ కొరత కొనసాగుతోంది. కడపలో చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెట్టేశారు. స్టాక్ ఉన్న బంకులకు జనం భారీగా వెళ్తున్నారు. దీంతో వాహనదారుల తాకిడి తట్టుకోలేక నిర్వాహకులు బంకులు మూసేసి వెళ్లిపోయారు. పెట్రోల్ కావాలనుకునేవారు పట్టు వదలని విక్రమార్కుల్లా గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉంటున్నారు. జమ్మలమడుగులోనూ బంకులు జనంతో నిండిపోయాయి. వాహనాల బారులతో అక్కడక్కడా ట్రాఫిక్ జాం ఏర్పడింది.కాకినాడ జిల్లాలోనూ చమురు అందుబాటులో లేక జనం అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి బంకుల వద్ద నిల్చుంటున్నారు. స్టాక్ అయిపోవడంతో అక్కడి నుంచి మరో బంకుకు పరుగులు తీస్తున్నారు.డీజిల్ దొరక్క రైతులు ఆందో ళన : డీజిల్ కొరతతో కోనసీమ ప్రాంతంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి కోత మిషన్లకు డీజిల్ దొరక్కపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. డీజిల్ ఉన్న చోట కిలోమీటర్ల మేర క్యూ కడుతున్నారు. రైతులెవరూ ఆందోళన చెందొద్దని వరికోత మిషన్లకు డీజిల్ పంపిణీకి చర్యలు తీసుకు ంటామని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలుచోట్ల డీజిల్ కొరత ఏర్పడింది. గుంటూరు నగరంలో అనేక పెట్రోల్ బంకుల ముందు నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. డీజిల్ దొరకదనే ఆందోళనతో వాహనదారులు కొట్టించుకునేందుకార్లు బారులు తీరాయి. పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతా ల్లో పెట్రోలు బంకుల్లో శనివారం నంచే డీజిల్ సరఫరా నిలిచిపోయింది. మేడికొండూరు, పేరేచర్ల, ఫిరంగిపురం లాంటి అనేక ప్రాంతాల్లో డీజిల్ కొరత తీవ్రంగా ఉంది.పెట్రోల్ బంకుల వద్ద బారులు : ఎన్టీఆర్ జిల్లాలో డీజిల్, పెట్రోల్ నిల్వలు నిండుకోవడంతో వినియోగదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. చాలా బంకులు వద్ద ఇప్పటికే నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. విజయవాడ నగరంలోని కొన్ని బంకులలో ఇంధన కొరత ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ఆటోనగర్, పటమట, మొగల్ రాజుపురం, యనమలకుదురు తదితర ప్రాంతాల్లో అర్ధరాత్రి నుంచి క్యూలైన్ లు ఉన్నాయి. పెట్రోలు కేవలం 200 రూపాయలు పరిమితం చేయటంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు.తిరువూరు, కంచికచర్ల, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో కొరత నెలకొంది. ముఖ్యంగా మైలవరం మండలంలోని 7 బంకుల్లోనూ డీజిల్ అందుబాటులో లేదు, కొన్ని చోట్ల పెట్రోల్ కూడా దొరకడం లేదు. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్ల సమయం కావ డంతో, రవాణా వాహనాలకు వ్యవసాయ పనులకు ఇంధనం దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల కంపెనీలు సరఫరాను తగ్గించాయి. తాజా పరిస్థితులు, పరిణామాలపై నేడు పౌరసరఫరాల శాఖ కమీషనర్ వీడియో కాన్ ఫరెన్స్ ద్వారా చమురు కంపెనీ ప్రతినిధులు, పెట్రోలు డీలర్ల సంఘా నాయకులు ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. సరఫరాను మరింత మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. జిల్లాల వారీగా ఇంధన కొరత పరిస్థితిలపై పూర్తి స్థాయిలో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష : మార్కాపురం జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత వేధిస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. పెట్రోల్, డీజిల్ ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ కొనసాగుతోంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాల్లో దాదాపుగా బంకులు మూతపడ్డాయి. మార్కాపురంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులో ఉదయం నుంచి ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి.ఇంధన కొరత, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.

# ఏపీలో రికార్డు స్థాయికి ఎండలు.. హీట్ వేవ్ అలర్ట్ జారీ, 23 మండలాల్లో వడగాల్పులు



**అమరావతి, ఏప్రిల్ 26:** ఏపీలో భానుడు భగ్గుమంటున్నాడు. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపో తున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యు డు ఉగ్రరూపం దాల్చి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాడు. ఎండలకు తోడు తీవ్రమైన వేడి, ఉక్కపోతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శనివారం పలు జిల్లాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం నమోదైన గణాంకాలు రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల తీవ్రతను అద్దం పడుతున్నాయి. కర్నూలు జిల్లా నగరడోనలో అత్యధికంగా 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిసో ంది.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 172 మండలాల్లో 41 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. అనంతపురం జిల్లా రాయదుర్గం, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 43 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కోస్తాంధ్రలోని నెల్లూరు, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో కూడా 42 డిగ్రీలకు పైగా వేడి గాలులు వీస్తున్నాయి. నేడు (ఆదివారం ) సుమారు 23 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోండి..ఎండ దెబ్బ, వడదెబ్బ నుంచి రక్షణ పొందడానికి విపత్తు నిర్వహణ సంస్థ కొన్ని కీలక సూచనలు చేసింది. ప్రధానంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగడం మానుకోవాలి. బయటకు వెళ్లాల్సి వస్తే తలకి టోపీ లేదా గొడుగు ధరించాలి. శరీరాన్ని డీహైడ్రేషన్ నుంచి కాపాడుకోవడానికి దాహం వేయకపోయినా తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, వంటి ద్రావణాలు తీసుకోవాలి. మద్యం, టీ, కాఫీలు, అధికంగాఉండే కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరం. మసాలాలు వడిన ఆహార పదార్థలకు దూరంగా ఉండాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం విషయంలో అదనపు జాగ్రత్తలు అవసరం. వడదెబ్బ లక్షణాలు తల తిరగడం, వాంతులు, అధిక జ్వరం కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రది ంచాలి. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇప్పటికే స్థానిక సంస్థల ద్వారా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. పశువుల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి సరైన నీటి సదుపాయం కల్పించాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. రాబోయే్ ఉష్ణోగ్ర మరింత పెరిగే ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండటం అవసరమని అధికారులు వెల్లడించారు.

# ఇంధన సరఫరాలో ప్రజలకు వాస్తవాలు చెప్పండి



**అమరావతి, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో ఇంధన కొరత లేదని ఈ విషయాన్ని గమనించాలని వాహనదారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో ఒక్కసారిగా పెరిగిన అమ్మకాలతో ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆ కారణంతోనే డీజిల్, పెట్రోల్ కొరత అంటూ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇంధన సరఫరా పరిస్థితిపై ఆదివారం అమరావతిలో ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సరఫరా వాస్తవ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ యాక్టివ్‌గా పని చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. రైతులతోపాటు అత్యవసర సేవలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని వారిని కోరారు. పోలీస్ శాఖతో సమన్వయం అవసరమని ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులకు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది.. మంత్రి నారాయణ ధ్వజం

**నెల్లూరు, ఏప్రిల్ 26 :** తనపై, ప్రభుత్వంపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు పెంచాలని సంకల్పించామని తెలిపారు. తన అభ్యర్థన మేరకు దాతలు ముందుకొచ్చారని తెలిపారు. ఓ దాత రూ.2 కోట్లు ఇచ్చారని.. ఒక్క పైసా కూడా కార్పొరేషన్ నుంచి ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో అవినీతి జరిగిందని వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు



చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎ= హైస్కూల్ రాష్ట్ర ంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందని చెప్పుకొచ్చారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ నారాయణ గ్రూప్స్ నుంచి ఉచితంగా ఇస్తున్నా మని స్పష్టం చేశారు. 10 బస్సులకు అయ్యే ఖర్చు నారాయణ విద్యాసం స్థలే భరిస్తున్నాయని వెల్లడించారు. యూనియన్ బ్యాంక్ 4 బస్సులు ఇచ్చిందని.. వాటి నిర్వహణకు అయ్యే ఖర్చులను నారాయణ విద్యాసంస్థలే భరిస్తున్నాయని తెలిపారు. పేదరికం వల్ల తాను నడిచి స్కూలుకు వెళ్లేవాడినని.. ఆ కష్టం పిల్లలకు రాకూడదనే... తమ సొంత నిధులు వెచ్చించి రూ.5 కోట్లతో 7,900 సైకిళ్లు పంపిణీకి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 15 మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లుగా అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకొచ్చారని వెల్లడించారు. దానిని కూడా వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధికి రూ.850 కోట్ల నిధులు తీసుకువచ్చామని.. తన దగ్గర పనిచేసే వారినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ, సోషల్ మీడియాలో కథనాలు ప్రచురించడం భావ్యం కాదని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# కొటియాలో ఇద్దరి గిరిజనుల అరెస్టు.. ఒడిశా పోలీసులపై మంత్రి ఫైర్

**పార్వతీపురం మన్యం:** జనగణనకు సహకరించలేదని కొటియాలో ఇద్దరు గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేయడంపై ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహించారు. కొటియా గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఏపీలో మీ దౌర్జన్యం ఏంటని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి ప్రశ్నించారు. ఆ ప్రాంతం ఏపీకి చెందినదే అని స్పష్టం చేశారు. తమ భూభాగంలో మీ పెత్తనం ఏంటని ఒడిశా పోలీసులను మంత్రి నిలదీశారు. అరెస్టు చేసిన ఇద్దరినీ వెంటనే విడుదల చేయాలని మంత్రి సంధ్యారాణి డిమాండ్ చేశారు.వివాదం ఏంటి..? ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య కొటియా



ప్రాంతం దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉంది. ఏపీలోని విజయనగరం, ఒడిశాలోని కోరాపుట్ జిల్లాల మధ్య ఈ ప్రాంతం ఉంది. ఇక్కడ ఉన్న 21 గ్రామాలను కొటియా గ్రామాలుగా పిలుస్తుంటారు. అయితే, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలుగా ఏర్పడిన సమయంలో ఈ గ్రామాలను ఏ రాష్ట్రంలోనూ కలపలేదు. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తింది. ఆ ప్రాంతం తమదంటే తమదంటూ వాదించాయి.ఈ సమస్యపై 1968లో రెండు రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు వెళ్లాయి. ఏళ్ల తరబడి విచారణ అనంతరం ఈ పంచాయితీని పార్లమెంట్‌లో పరిష్కరించుకోవాలని 2006లో ధర్మాసనం తీర్పునిచ్చింది. అయితే, నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. కొటియా గ్రామాలను తమ ప్రాంతంగా రెండు రాష్ట్రాలు ప్రకటించుకున్నాయి. అక్కడ ఉన్న గిరిజనులకు ఇరు రాష్ట్రాలు తమ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాయి. వారి వద్ద రెండు రాష్ట్రాల ఓటర్ కార్డులు ఉంటాయి.

# 'ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయండి రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన ఆప్





**న్యూఢిల్లీ:** తమ పార్టీని వీడి ఇటీవలే బీజేపీలో చేరిన ఏడు గురు రాజ్యసభ సభ్యులపై అనర్హత వేటు వేయా లని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు పిటి షన్ సమర్పించారు. ఈ సందర్భంగా విలేక రులతో మాట్లాడుతూ, ఆ ఏడుగురు ఎంపీల చర్య పార్టీ ఫిరాయింపు నిరోధక చట్ట నిబం ధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అందుకే వారి సభ్యత్వాన్ని పార్టీ ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. గత శుక్రవారం ఆప్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ తన సిద్ధాంతాలు, విలువలు, నైతికత నుంచి పక్కకు తప్పిందని ఆరోపిస్తూ రాఘవ్ చడ్డా, అశోక్ మిత్తల్, సందీప్ పాఠక్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్త, విక్రమ్ సాహ్నీ, స్వాతి మలివాల్ పార్టీని వీడారు. అంతేకాదు ఆ వెంటనే బీజేపీలో చేరారు. బీజేపీలో తాము చేర డాన్ని సమర్థించుకుంటూ రాఘవ్ చడాథ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాజ్యాంగం ప్రకారం, ఒక పార్టీలోని మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు వేరే పార్టీలో చేరితే, అది విలీనం కిందకు వస్తుంది. రాజ్యసభలో ఆప్ పార్టీకి మొత్తం 10 మంది ఎంపీలు ఉన్నారు. వారిలో ఏకంగా ఏడుగురు బీజేపీలో చేరారు. కనుక ఇది విలీనం కిందకు వస్తుంది" అని అన్నారు. పంజాబ్ ప్రజలను చడ్డా వంచించారు! అయితే చడాథ సహా ఆరుగురు ఎంపీలు పార్టీ ఫిరాయించడంపై ఆప్ నేత సంజయ్ సింగ్ మండిపడ్డారు. ఈ ఫిరాయింపు ప్రజల తీర్పును, ముఖ్యంగా పంజాబ్ ప్రజలను వంచించడమేనని ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ఎందుకంటే ఆప్‌ను వీడిన ఏడుగురు ఎంపీలలో ఆరుగురు పంజాబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే కావడం గమనార్హం. కాగా, ఈ అంశంపై తాము సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్‌తో సహా పలువురు రాజ్యాంగ నిపుణులను సంప్రదించామని సంజయ్ సింగ్ అన్నారు. పార్టీ ఫిరాయించిన సదరు ఎంపీలు చట్టం ప్రకారం అనర్హతకు గురవుతారని వాళ్లు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. "ఈ సభ్యులు ఆప్? ద్వారా ఎన్నికై, ఆపై పార్టీని వీడి మరో పార్టీలో చేరారు. ఇది పంజాబ్? ప్రజలకు, భారత రాజ్యాంగానికి చేస్తున్న ద్రోహం" అని సంజయ్ సింగ్ విమర్శించారు. ఎంపీలకు నిరసన సెగ మరోవైపు పార్టీ వీడిన ఎంపీలకు నిరసన సెగలు తగులుతున్నాయి. జలంధర్‌లోని హర్భజన్ సింగ్ నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. రాజ్యసభలో ఆప్ ఎంపీగా కూడా వ్యవహరించిన ఈ మాజీ క్రికెటర్, ఇటీవల బీజేపీలో చేరారు. బీజేపీలోకి ఆప్? ఎమ్మెల్యేలు! మరోవైపు పంజాబ్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా బీజేపీలో చేరే అవకాశం ఉందన్న ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తోసిపుచ్చింది. అందులో ఏ మాత్రం వాస్తవం లేదని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్‌సింగ్ అన్నారు. బీజేపీతోపాటు ఆ పార్టీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే అవకాశం ఉందన్నారు. ఇది గందరగోళం సృష్టించటం తప్ప మరొకటి కాదని సంజయ్‌సింగ్ చెప్పారు."వదంతులు, అసత్య ప్రచారాలు బీజేపీ, రాఘవ్ చడ్డా, ఇతరుల ద్వారా జరిగే అవకాశం ఉంది. మొత్తం పంజాబ్‌లో వారిపై వ్యతిరేకత ఉంది. వారికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నినాదాలు చేస్తున్నారు. పార్టీకి, పంజాబ్‌కు ద్రోహం చేశారని ప్రజలు భావిస్తున్నారు. మరో రద్దుకానుంది. అలాంటి వారి వెంట ఏ ఎమ్మెల్యే వెళ్తారు."- సంజయ్‌సింగ్, ఆప్ సీనియర్ నేతఆప్? నాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలి! పల ువురు ఆప్ నేతలు పార్టీ వీడడంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే ఇంతకు ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నిర్ణయాలు తీసుకునే హక్కు ప్రతి వ్యక్తికీ ఉంటుందన్నారు. అయితే నేతలు పార్టీని ఎందుకు వీడుతున్నారో పార్టీ నాయకత్వాలు తప్పక ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచిం చారు. ఆప్ సరైన మార్గంలో నడిచి ఉంటే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడి ఉండేవారు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత అని హజారే తేల్చిచెప్పారు.

# నాయకత్వ మార్పుపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ : డీకే శివకుమార్



**బెంగళూరు:** నాయకత్వ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి తాను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కట్టుబడి ఉంటామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. పార్టీ నాయకత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం తనకుఉందని అన్నారు. ఢిల్లీ నుంచి ఆదివారంనాడు బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న డీకే కొద్దిసేపు మీడియాతో మాట్లాడారు. మే 4న నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కర్ణాటకలో నాయకత్వ మార్పు, మంత్రివర్గ విస్తరణ జరుగుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గత రెండు రోజులుగా హస్తినలో డీకే ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో అధిష్టానంతో జరిపిన చర్చలపై మీడియా ప్రశ్నించగా, సమయం వచ్చినప్పుడు మీకే తెలుస్తుందని, ఇప్పటికి చెప్పేదేమీ లేదని అన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలున్నట్టు సీనియర్ మంత్రి సతీష్ జార్కిహోలి పేర్కొనడంపై అడిగినప్పుడు అలాంటిదేమీలేదని డీకే సమాధానమిచ్చారు. ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో నాయకత్వ మార్పు జరిగే అవకాశాలపై అడిగినప్పుడు, ఈ అంశాన్ని తాను ఎప్పుడూ ప్రస్తావించలేదని, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను, ముఖ్యమంత్రి కట్టుబడి ఉంటామని చెప్పారు. బ్యానర్లు, ప్రకటనలు వద్దుమే 15న తన పుట్టినరోజున ఎవరూ రోడ్లపై బ్యానర్లు పెట్టడం కానీ, అడ్వర్‌టైజ్‌మెంట్లు కానీ ఇవ్వవద్దని డీకే కోరారు. రోడ్లపై ఇబ్బందులు కలిగించ వద్దని పార్టీ కార్యకర్తలను, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఫ్లెక్సీలు పెట్టే వారిపై కేసులు పెట్టాలని, జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించనున్నట్టు చెప్పారు.

# ఉద్ధవ్ 'సేన'లో మళ్లీ చీలిక సంకేతాలు.. బీజేపీ నేతలతో ఎంపీల సమావేశాలు



**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మరో చీలిక ఎదుర్కోనున్నట్లు కనిపిస్తున్నది. ఆయన పార్టీకి చెందిన కొందరు ఎంపీలు బీజేపీ నేతలతో సమావేశం కావడం అనుమానాలకు తావిస్తున్నది. మరాఠ్వాడా ప్రాంతంలో ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేత, మూడుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సంజయ్ జాదవ్, ముంబైలోని ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీలో జరిగిన కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు. అలాగే సేనా భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సభ్యుల మరో సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. దీంతో సంజయ్ జాదవ్ గైర్హాజరు పార్టీ వర్గాల్లో ఆందోళనలు రేకెత్తించింది. అప్పటి నుంచి ఆయన అందుబాటులో లేరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, శివసేన (యూబీటీ)కి చెందిన హింగోలి నియోజకవర్గం ఎంపీ నాగేష్ పాటిల్ అష్టికర్, యవత్మాల్-వషీం నియోజకవర్గం ఎంపీ సంజయ్ దేశ్‌ముఖ్ కలిసి ఇటీవల కేంద్ర మంత్రి ప్రతాపరావు జాదవ్ ఢిల్లీలో ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను సంజయ్ జాదవ్ ఢిల్లీలో కలిసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఏదో రాజకీయ మంతనాలు జరుగుతున్నాయన్న ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. మరోవైపు శివసేన (యూబీటీ) అగ్రనాయకత్వం, ఆ పార్టీ ఎంపీల మధ్య సమన్వయం లేనట్లు తెలుస్తున్నది. దీని పట్ల కొందరు ఎంపీలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనకు ఇది కారణమని వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎంపీలు ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ముగ్గురు ఎంపీలు బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# టేకాఫ్ అవుతుండగా స్విస్ విమానంలో మంటలు ఎమర్జెన్సీ ప్రకటించిన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్



**దిల్లీ :** దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం త్రుటిలో విమాన ప్రమాదం తప్పింది. టేకాఫ్ అవుతుండగా విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగు ప్రయాణికులు గాయపడ్డారు. దిల్లీ విమానాశ్రయం పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. అసలేం జరిగిదంటేఅధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో జరిగింది. స్విస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన స్విస్ ఎయిర్ ఫ్లైట్ ఎల్? ఎక్స్147 దిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు బయల్దేరడానికి సిద్ధమైంది. టేకాఫ్ అవుతున్న సమయంలో విమానంలో ఎడమ చక్రం వద్ద నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే విమానాన్ని నిలిపివేసి ప్రయాణికులను కిందకు దించేశారు. అత్యవసర స్లైడ్?లను ఉపయోగించి కిందకు దించుకున్న సమయంలో నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. విమానంలో మొత్తం 232 మంది ప్రయాణికులు ఉన్నారు. తెల్లవారుజామున 2:06 గంటలకు రన్‌వే 28 వద్ద "ఫుల్ హైడ్రాలిక్ ఎమర్జెన్సీ"గా ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందింది. వెంటనే ఐదు ఫైర్ టెండర్లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చాయి. చివరకు ఉదయం 3:30 ప్రాంతంలో విమానాన్ని సురక్షితంగా నిలిపినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు వసతి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మరో విమానంలో వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమానాన్ని తనిఖీ చేసి తదుపరి చర్యలు చేపట్టేందుకు స్విస్ సాంకేతిక నిపుణులు దిల్లీకి రానున్నారు. దిల్లీ ఎయిర్‌పోర్టు లో ఢీకొన్న స్పేస్‌జెట్, ఆకాశ విమానాలుఏప్రిల్ 16న దిల్లీ విమానాశ్రయంలో భారీ ప్రమాదం తప్పింది. స్పైస్‌జెట్ విమానం టాక్సింగ్ చేస్తుండగా నిలిచి ఉన్న ఆకాశ ఎయిర్ విమానా న్ని ఢీకొట్టింది. స్పైస్‌జెట్ విమానం గేటు వద్దకు కదులుతున్న సమయంలో హైదరాబాద్‌కు టేకాఫ్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని ఢీకొన్నాయి. విమాన ప్రయాణికులు, సిబ్బంది ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై నిలిచి ఉంది. అదే సమయంలో లేహ్ నుంచి వచ్చి పార్కింగ్ వైపు వెళ్తున్న స్పైస్‌జెట్ విమానం ఆకాశ ఎయిర్ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమైంది. అదే క్రమంలో ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు భాగం స్వల్పంగా దెబ్బతింది. ఈ ఘటన విమానాశ్రయంలోని టెర్మినల్ 1 వద్ద మధ్యాహ్నం 2.15 గంటల ప్రాంతంలో జరిగింది. ఈ ప్రమాదంపై డైరెక్టర్ జనరల్? సివిల్ ఏవియేషన్? స్పందించింది. అకాశ ఎయిర్-స్పైస్‌జెట్ విమానాల ఘటనపై దర్యాప్తు చేపట్టింది. విచారణ పూర్తయ్యే వరకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, స్పైస్‌జెట్ పైలట్లను విధుల నుంచి తొలగించిందిగత నెలలోనూ ఇంజిన్ సమస్యగత నెల మార్చి 28న విశాఖపట్నం నుంచి దిల్లీకి వస్తున్న ఒక ఇండిగో విమానం ఇంజిన్ సమస్య తలెత్తింది. దీంతో దిల్లీ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పైలట్ సమాచారంతో వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ విమానాశ్రయంలో ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. విమానానికి కూడా ఎలాంటి నష్టం జరగలేదని వెల్లడించారు.

# ట్రంప్ లక్ష్యంగా దుండగుడి కాల్పులు- ఇంతకీ నిందితుడు ఎవరు ఘటన ఎలా జరిగింది



**అమెరికా:** అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో జరిగిన ప్రతిష్ఠాత్మక వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ కార్యక్రమం కాల్పుల ఘటనతో ఒక్కసారిగా అగ్రరాజ్యమంతా ఉలిక్కిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న ఆ కార్య క్రమంలో ఓ దుండగుడు బహుళ ఆయుధాలతో భద్రతా చెక్‌పాయింట్‌పైకి దూసుకొచ్చి కాల్పు లకు యత్నించడం తీవ్ర కలకలం రేపింది. భద్రతా సిబ్బంది సమయోచితంగా స్పందిం చడంతో పెద్ద ప్రమాదం తప్పినా, ఘటన తర్వాత ట్రంప్ కూడా తనే లక్ష్యంగా కాల్పులు జరిపినట్లు చేసిన వ్యాఖ్యలు చేయడం మరింత సంచలనంగా మారింది. ఇదేం మొదటిసారి కాదని కూడా అనడంతో గత ఘటనలు కూడా చర్చనీయాంశమయ్యాయి. అసలు ఏం జరిగింది ఎలా జరిగిందినిందితుడు ఎవరు? ట్రంప్ ఏమన్నారో తెలుసుకుందాం. ఘటన ఎలా జరిగింది? వాషింగ్టన్‌లోని ప్రముఖ హిల్టన్ హోటల్‌లో డిన్నర్ నిర్వహించారు. రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరైన ఆ కార్యక్రమానికి అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే కార్యక్రమం జరుగుతున్న సమయంలో అనూహ్యంగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ చెక్‌పాయింట్ వైపు దూసుకొచ్చాడు. అతడి వద్ద షాట్‌గన్, హ్యాండ్‌గన్‌తో పాటు పలు కత్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అతడిని ఆపేందుకు ప్రయత్నించగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌కు గాయమైంది. అయితే అతడు ధరించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ కారణంగా ప్రాణాపాయం తప్పిందని అధికారులు తెలిపారు. గాయపడిన అధికారి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స కోలుకుంటున్నాడు. నిందితుడు ఎవరు? ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 31 ఏళ్ల కోల్ టామస్ అలెన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. ఇంజినీరింగ్‌లో చదివిన అలెన్, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసినట్టు సమాచారం. ప్రస్తుతం అతడిని ఆసుపత్రిలో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించకపోయినా, అతడి నేపథ్యం, ఉద్దేశ్యం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగువ్యక్తం చేశారు. కార్యక్రమం జరిగిన హోటల్‌ను అంతగా సురక్షితమైన ప్రదేశం కాదంటూ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి కీలక కార్యక్రమాలను మరింత భద్రత కలిగిన ప్రదేశాల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శక్తిమంతమైన వ్యక్తులపై దాడులు జరుగుతూనే ఉంటాయ్! కాల్పుల ఘటనలో తానే లక్ష్యంగా ఉండవచ్చని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఒక మీడియా ప్రతినిధి దాని గురించి అడిగినప్పుడు, ఆయన "అనుకుంటాను" అని అన్నారు. తాజాగా జరిగిన ఘటన మాత్రం అనూహ్యమైనదంటూ అభివర్ణించారు. ఇదేం మొదటి దాడి కాదని తెలిపారు. తనపై దాడికి యత్నించడం ఇదే తొలిసారి కాదని, గతంలో పెన్సిల్వేనియాలోనూ దాడికి యత్నించారని చెప్పారు. శక్తిమంతమైన వ్యక్తులపై దాడులు జరుగుతూనే ఉంటాయని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని అభిప్రాయపడ్డారు. భద్రతపై చర్చఈ ఘటనతో అమెరికాలో హైప్రొఫైల్ ఈవెంట్ల భద్రతపై మళ్లీ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక వ్యక్తి బహుళ ఆయుధాల, అతిథులు భయంతో కవర్లు తీసుకున్నారు.

# ఫిరాయింపు ఎంపీలపై వేటు.. రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ వినతి పత్రం



**న్యూఢిల్లీ:** పార్టీ ఫిరాయింపులకు పాల్పడి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ ఆదివారంనాడు కోరింది. ఈ మేరకు సీపీ రాధాకృష్ణన్‌కు ఆప్ సీనియర్ నేత సంజయ్‌సింగ్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంపీల చర్యలు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబం ధనలకు విరుద్ధమని అన్నారు. ఎంపీల ఫిరాయి ంపులు ప్రజాతీర్పునకు ద్రోహం చేయడమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని సంజయ్‌సింగ్ తెలిపారు. ముఖ్యంగా ఫిరాయింపులకు పాల్పడిన వారిలో ఆరుగురు పంజాబ్ నుంచి ఆప్ టిక్కెట్టుపై ఎన్నికయ్యారని చెప్పారు. ఇప్పుడు పార్టీ ఫిరాయించి బీజేపీలో చేరడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపణ తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు వారి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా రాజ్యసభ ఛైర్మన్‌ను కోరినట్టు చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీకి గత శుక్రవారంనాడు గట్టి దెబ్బ తగిలింది. పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, విక్రమ్ సాహ్నీ, స్వాతి మలివాల్‌లు బీజేపీలో విలీనమైనట్టు ప్రకటించారు. కేజ్రీవాల్ పార్టీ ఏ సిద్ధాంతాలతో మొదలైందో ఆ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చిందని వారు ఆరోపించారు. తమ విలీనాన్ని సమర్థించుకుంటూ మూడింట రెండువంతుల మంది సంస్థలో విలీనమయ్యేందుకు రాజ్యాంగ నిబంధన అనుమతిస్తుందని రాఘవ్ చద్దా చెప్పారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్పులు



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం కలకలం రేపింది. వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో దుండగుడుకాల్పులు జరిపాడు. వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా ప్రాంతానికి తరలించారు. కాగా, కాల్పులు జరిగినప్పుడు ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్(అదే హోటల్‌లో బస చేశారు. కాల్పుల ఘటనపై పాల్ స్పందిస్తూ తాను ఎప్పుడు అమెరికా వచ్చిన ఇదే హోటల్‌లో ఉంటానని చెప్పారు. తన జీవితంలో ఎప్పుడు కూడా ఇలాంటి పరిస్థితిని చూడలేదన్నారు. యుద్ధాల వల్లే ఈ పరిస్థితి తెలెత్తిందని పేర్కొన్నారు. శాంతి కోసం పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాక్‌లో నీటి కొరత - సింధూ నదీజలాలపై 'దాయాది' కాళ్ల బేరానికి రానుందా?



**పాకిస్థాన్:** ప్రస్తుతం తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతోంది. ఆ దేశ వ్యవసాయ రంగం కుదేలయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ దుస్థితిలో భారత్‌తో కాళ్ల బేరానికి పాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2025లో పహల్గాం ఉగ్రదాడి అనంతరం సింధూ నదీజలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. ఆ ఒప్పందాన్ని పునరుద్ధరించే మాటనే భారత్ ఎత్తడం లేదు. నీటి ఎద్దడి నేపథ్యంలో పాక్ మొండివైఖరిని వీడి భారత్‌తో చర్చలకు వచ్చే సూచనలు ఉన్నాయని మాజీ బ్యూరోక్రాట్ కేబీఎస్ సింధు అంటున్నారు. ఈసారి పాక్ చర్చలకు వచ్చినప్పుడు, భారత్‌తో సరి సమాన భాగస్వామిగా కాకుండా నీటి సంక్షోభంలో ఉన్న దేశంగా వస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పాక్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ధ్రువీకరించదగిన చర్యలతో ముడిపడి ఉండాలని సూచించారు. అనంతరం సింధూ నదీజలాల ఒప్పందం అమలును భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై ఆనాడు భారత్ తీసుకున్న ఈ చర్యపై మళ్లీ చర్చ మొదలైంది. జల భద్రత, సార్వభౌమాధికారం, దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళిక అనే కీలకమైన కోణాల్లో దీనిపై ఇప్పుడు డిస్కషన్ జరుగుతోంది. పాక్‌పై తీసుకున్న ఈ చర్యను ఒక శాశ్వత జలసంబంధ, భౌగోళిక రాజకీయ ప్రయోజనంగా భారత్ మార్చుకోవాలని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు సూచిస్తున్నారు

# మేకప్" వేసుకుని పడుకుంటే ఏం జరుగుతుందో తెలుసా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

: ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే, ఈ విషయంలో కొందరు కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అవుతుంటారు. మరి, ఇవి మంచివో,కావో ఇప్పుడు తెలుసుకుందాం!మేకప్?పై మేకప్ వద్దు : ఆఫీస్ పూర్తవగానే నేరుగా ఫంక్షన్?కు వెళ్లాల్సి వచ్చినప్పుడు, చాలామంది ఉదయం వేసుకున్న మేకప్?పైనే తిరిగి టచప్ చేస్తుంటారు. కానీ, అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదని సూచిస్తున్నారు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుందట. చర్మం బాగా ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.సన్?స్క్రీన్ తప్పనిసరి : చాలామంది మేకప్ వేసుకున్నాం కదా, ఇంక సన్?స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ, అది మంచిది కాదంటున్నారు నిపుణులు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ ఒక్కటేనట. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుందట. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని ఝుఎ- శీఝశ్రీఱఅఱఅఝ పేర్కొంది.సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' - మీరు ఎలా ఉపయోగిస్తున్నారు బ్రష్?లు క్లీన్ చేస్తున్నారా? : మనం రోజూ ఉపయోగించే మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం



చేయాలంటున్నారు నిపుణులు. ఎందుకం టే, క్లీన్ చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతుందట. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని చెబుతున్నారు. అందుకే, మేకప్?కి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం తప్పనిసరి.డ్రయర్‌తో తల ఆరబె డుతున్నారా? : ఉదయాన్నే లేచి, తలస్నానం చేసేసరికే ఆఫీస్‌కు టైం అవుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఉండదు. అందుకే చాలామంది హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు. కానీ, దానివల్ల జుట్టు ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్?నర్స్, కర్లర్స్ ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయట. దీంతో జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరైపో తాయి. కాసేపటికే జుట్టు నిర్జీవంగా గరుకుగ తయారవుతుంది. కాబట్టి, హెడ్‌బాత్? చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మేలు. అలాగే, తడిగా ఉన్న జుఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ముందు మీ ముఖానికి ఉన్న మేకప్?ను పూర్తిగా తొలగించుకోవాలట. లేదంటే, మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట. గడువు తేదీ గమనిస్తున్నారా? : మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలాగే ఉన్నా వాటిని వినియోగిస్తునే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీని కూడా ఎప్పటికప్పుడు గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ గడువు తేది దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పైరీ తేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిదట.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చంద్రుని చేరుకునే తరుణం ఆసన్నమైంది- 'ఆర్టెమిస్ II కౌంట్‌డౌన్ స్టార్ట్

నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ ×× మిషన్ ప్రయోగానికి సమయం ఆసన్నమైంది. ఈ మిషన్?ను ఏప్రిల్ 1, 2026న సాయంత్రం 6:24 గంటలకు () లేదా ఏప్రిల్ 2, 2026న ఉదయం 3:54 గంటలకు () ప్రయోగించేందుకు సిద్ధమయింది. ఈ మిషన్ ద్వారా నాసా దాదాపు 53 సంవత్సరాల తర్వాత (1972 నాటి అపోలో 17 తర్వాత) చంద్రుడిపైకి మానవులను మరోసారి పంపించేందుకు ప్రయత్నిస్తోంది.

వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మిషన్?ను ప్రయోగించేందుకు ప్లాన్ చేశారు. అయితే ఇంధన లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకూ ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయోగానికి సంబంధించిన కౌంట్?డౌన్ ప్రారంభమయింది. మిషన్?లో భాగంగా ఏప్రిల్ 2, 2026న ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో ముగ్గురు పురుషులు, ఒక మహిళ బయలుదేరనున్నారు.క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్)జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్)నాసా ఈ నలుగురు వ్యోమగాములను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా ఓరియన్ స్పేస్?క్రాఫ్ట్ వ్యోమగాములను భూమి నుంచి 2,30,000 మైళ్లకు పైగా ఉన్న చంద్రుడి అత్యంత దూరపు బిందువు వద్దకు తీసుకువెళ్లి, తిరిగి "ఫ్రీ-రిటర్న్" పథంలో భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చారిత్రాత్మక మిషన్?లో వ్యోమగాములు దాదాపు 10 రోజులు చంద్రుని చుట్టూ కక్ష్యలో ప్రయాణించనున్నారు.ఈ స్పేస్ మిషన్?ను రియల్ టైమ్‌లో ట్రాక్ చేసేందుకు వీలుగా నాసా ఇటీవలే "ూాూఔ"ని కూడా పరిచయం చేసింది. దీంతో భూమిపై నుంచే "ఆర్టెమిస్ ××" మిషన్‌ను నిజ సమయంలో ట్రాక్ చేసే అవకాశం లభిస్తుంది. ఇంకా చీూఝూ యాప్ "ఆగ్మెంటెడ్ రియాలిటీ" ట్రాకర్ ద్వారా ఈ అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.ఈ మిషన్ ఎందుకు?: అన్నీ సవ్యంగా సాగితే ఈ మిషన్ చంద్రునిపై స్థిరమైన మానవ ఉనికిని స్థాపించాలనే నాసా ఆశయంలో కీలకమైన మైలురాయిగా నిలువనుంది. ఇది భవిష్యత్తు మూన్? మిషన్?లకు మార్గాన్ని సుగమం చేయడంతో పాటు అంగారక గ్రహానికి సిబ్బందితో కూడిన మిషన్‌కు పునాదిగా



# ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడుతుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! - 'నైట్ టెర్రర్' వేధిస్తోందా? ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం ు.వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.ప్రశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది.గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల ు.రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం - "జెన్ జెడ్" కొత్త బాటలు ఇవే!



జెన్ జెడ్‌లు, ఈ పేరు వినగానే గుర్తుకువచ్చేది వారి వింతైన విధానాలే. నచ్చినవి చేస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. అలాంటి కోవలోకి మరో విప్లవాన్ని తీసుకువచ్చారు. దాన్ని రీసెట్ జనరేషన్ ట్రెండ్?గా పిలుస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ంఆర్ = మైక్రో రిటైర్?మెంట్ : టేక్ బ్రేక్ బిఫోర్ యు బ్రేక్ అనే సూత్రంతో నేటి యువత మైక్రో రిటైర్‌మెంట్‌ను తెరమీదకు తెస్తోంది.కెరీర్?లో విరామం అనేది అలసిపోయిన వారికోసం మాత్రమే కాదనీ, లైఫ్?ని డిజైన్ చేసుకునే ప్రణాళికలోనే భాగమని జెన్?జీలు చెబుతున్నారు.ఐదేళ్ల పాటు పనిచేసి 6 నుంచి 12 నెలలు విశ్రాంతి తీసుకుని కొత్త ఉత్సాహం, నైపుణ్యాలతో మళ్లీ పనిలో చేరడమే దీని ఉద్దేశం.ప్రస్తుతం సంపన్న భారతీయులు మొత్తం జీవితంలో రెండు, మూడు విరామాలు తీసుకునే ట్రెండ్ నడుస్తోంది.తొలిసారి తీసుకున్న స్వల్ప విరామం తర్వాత 87 % జీవన నాణ్యత మెరుగుపడి దని నివేదికలు చెబుతున్నాయి.దీనివల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెరగడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.లెస్ = లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్ : కంటికి నచ్చినవన్నీ కొనే 'హాల్ కల్చర్'?కు తెరదించుతూ 'లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్' అనే కొత్త ట్రెండ్ తీసుకువస్తున్నారు. డి-ఇంఫ్లూయెన్సింగగా చెప్పుకొంటున్న ఈ పోకడను సామాజిక మాధ్యమాల్లో కూడా మద్దతు లభిస్తోంది. కుప్పలు, కుప్పలుగా వస్తువులను కొనకుండా 'ఇది నాకు నిజంగా అవసరమా?' అని ఆలోచించడమే డీ-ఇన్ఫ్లూయెన్సింగ్.

ఇందులో భాగంగా ఏది తీసుకున్నా 'నాకు ఇది అవసరమా కాదా' అని ఆలోచించి ఖర్చు చేయడమే వీరి సక్సెస్ మంత్రగా చెప్పుకొంటున్నారు.ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట - నిపుణుల సూచనలు ఇవే!జెన్ = జీరో ఎక్సెస్ నాయిస్, ప్రశాంతతే పరమావధి : టార్గెట్?లు, మీటింగ్?లు, డెడ్? లైన్లు ఇలా ఎన్నో కారణాలతో నేటి ఉద్యోగుల్లో ప్రశాంతత కొరవడుతుండటంతో జీరో ఎక్సెస్ నాయిస్ (జెన్) ఫార్ములాను పాటిస్తున్నారు.

మనశ్శాంతినే స్టేటస్ గుర్తుగా మార్చుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.దీనికోసం వీలు చేసుకొని మరీ ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ప్రశాంతమైన ఉదయాలను ఆస్వాదించడానికి మొగ్గు చూపుతున్నారు.భారత్?లో 'వెల్‌నెస్ టూరిజం' 12 % పెరగడమే ఇందుకు నిదర్శనం.టైడ్ = టైం డిపెండెంట్, డిజిటల్ ఈక్విటీ సమయంపై స్వేచ్ఛ : 9 నుంచి 5 గంటల పని వేళలకు విముఖత ప్రకటిస్తూ టైమ్ డిపెండెంట్, డిజిటల్ ఈక్విట= ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగుతోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ=ి కి (టీఐడీఈ) స్వాగతం పలుకుతున్నారు.దీనివారి పరిభాషలో టైడ్ అని పిలుస్తున్నారు. సామగ్రిలో కాదు స్వేచ్ఛలో పెట్టుబడి పెట్టాలి అనేది వీరి నియమంగా మారుతుంది.దీని ద్వారా రియల్ ఎస్టేట్ వంటి స్థిరాస్తుల్లో కాకుండా క్షణాల్లో డబ్బుగా మలచగలిగే స్టాక్స్, సిప్?లో పెట్టుబడులు పెట్టడం ట్రెండ్?గా మారింది.ల కోసం కాకుండా ఇష్టంగా చేయాలనిపించే పని ప్రదేశాన్ని ఎంచుకోవడమే ఇందులోని ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పని ప్రదేశాల్లో ఫ్రీలాన్సింగ్ సేవలు 46.6 శాతం పెరగడం ఈ పోకడను సమర్థిస్తోంది.

ఎనర్జీ = ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ= ఇంటెన్షనల్ పేరెంటింగ్ :

తక్కువ మంది పిల్లలు, అదీ ఆలస్యంగా, అంటూ ఇంటెన్షనల్ పేరెంటింగ్ అనే ధోరణి జెన్? జెడ్?లో పెరుగుతోంది.

ఆర్థికంగా, మానసికంగా సిద్ధపడిన తర్వాతే అదీ ముప్పై, నలభై ఏళ్లకైనా సరే అప్పుడే పిల్లల్నికంటున్నారు.ఎక్కువ మంది సంతానం కంటే ఒక్కరిని కని అన్ని సౌకర్యాలు అందించడం మంచిదని వీరు భావిస్తున్నారు.మన దేశంలో నలభై ఏళ్ల తర్వాతే తొలి బిడ్డకు జన్మనిచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం.ఆర్థిక ప్రణాళిక ఉంటేనే :ఈ రీసెట్ పద్ధతి వినడానికి బాగున్నా, దీని వెనుక ఆర్థిక ప్రణాళిక పక్కాగా ఉండాల్సిందే.అందుకే యువత ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్, రిటైర్ ఎర్లీ సూత్రాన్ని అమలు చేస్తోంది.తక్కువ వయసులోనే అవసరమైన పొదుపు చేస్తున్నారు. తద్వారా ఉద్యోగం వదిలేసినా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడుతున్నారు.కంపెనీలు కూడా ఈ మార్పును గమనించి, తమ ఉద్యోగులకు తగిన విరామాలు ఇచ్చేలా పాలసీలను మారుస్తున్నాయి.40 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం కంటే, చిన్నచిన్న విరామాలు మనిషిని మరింత సమర్థంగా మారుస్తాయని నేటి తరం నమ్ముతుంది.

# ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్డును ఆవిష్కరించిన ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య

**- ప్రజలకు అన్యాయం జరుగుతే నిగ్గ తేల్చే విధంగా పాత్రికేయులు ప్రయత్నం చేయాలి**





**ఇల్లందు న్యూస్ :-** ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఆ ప్రాంత అభివృద్ధిని జరుగుతున్న తీరును పాత్రికేయులు తమ కలం ద్వారా నిజాలు రాయాలని, ప్రజలకు అన్యాయం ఏమాత్రం జరిగినా నిగ్గ తేల్చేవిదంగా విధంగా పాత్రికేయులు పనిచేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గుర్రం రాజేష్, సి హెచ్.సంతోష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాటేటి మధు, ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, కోశాధికారి గౌరీశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు షేక్ రఫీ,,గూగులోత్ రాజేష్, షేక్ చాంద్ పాషా, శివశంకర్, ప్రచార కార్యదర్శి దాస్యం సురేంద్రబాబు మిగతా కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి ఆయన చేతుల మీదుగా ఇల్లందు ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సెల్ ఫోన్ నెంబర్ల డైరీలను ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గతంలో పేపర్ కు మండలానికి పట్టణానికి ఒకే వారు ఉండేవారని, నేడు పేపర్లు పెరిగి నేడు అనేక పత్రికలు రావడం మూలంగా నిజాన్ని వెలికి తీసే బాధ్యత నేడు ఎక్కువ మందికి లభించిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆ ప్రాంత అభివృద్ధి పట్ల సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీపీలో ఎమ్మెల్యేలు వారికున్న బాధ్యతను విధానాన్ని మరిచిపోయి పని చేసినప్పుడు ఏ మాత్రం తేడా చూపించినప్పుడు ప్రజలకు జవాబు దారిగా నిజాన్ని నిగ్గ తెల్చే విధంగా తమ కలం పని చేయాలని శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మంచికి మంచి చెడు చెడు రాసే విధంగా ప్రయత్నం చేయాలని ఒక సూచన చేస్తున్నానని అని ఆయన తెలిపారు. నాయకులకు విలేకరులకు నిజాలు అబద్ధాలు రెండు ఉంటాయని కానీ ప్రజలకు మాత్రం నిజాలే తెలపాలని నిజాలే వారికి కావాలని నిజం మాత్రమే విలేకరులు చెప్పాలని అని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిలు పాత్రికేయులు ప్రజల కోసం పని చేయాలని ఏదన్నా రహదారి వేసిన సంక్షేమ పథకం గురించి చెప్పిన అది ఆ ప్రాంతం వరకే ఉంటుందని, పాత్రికేయులు రాసే వార్త గల్లి నుంచి ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి చేరవేసే విధంగా పాత్రికేయుల కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిగా వుంటూ ప్రజలకు ఏ విధమైన అన్యాయం జరిగినా నిగ్గ తేల్చే విధంగా ప్రతి పాత్రికేయుడు ప్రయత్నం చేయాలి అని తెలిపారు. డి. వీరన్న,మహేందర్ రెడ్డి, అబ్బూరి డానియల్, బత్తుల రాధాకృష్ణ, కే.సతీష్, వి.రాజు ఎస్ ప్రసాద్, ఐ ఎన్ టియు సి నాయకులు గోచికొండ సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# మే 9, 10 తేదీల్లో అరుణోదయ సాంస్కృతిక శిక్షణ తరగతులు

**- శ్రమజీవుల పోరాటాలే కళలకు మూలం**
**- జిల్లా కార్యదర్శి వాసం బుచ్చిరాజు**



**అశ్వారావుపేట,:** మండల పరిధిలోని కోయరంగాపురం గ్రామంలో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల కమిటీ సమావేశం ఉత్సాహంగా నిర్వహించబడింది. సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అనుబంధ సంఘమైన ఈ సమావేశానికి జల్లి నాగమణి అధ్యక్షత వహించారు. వచ్చే నెల (మే) 9, 10 తేదీలలో కోయరంగాపురం గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల స్థాయి శిక్షణ క్యాంపును నిర్వహించనున్నట్లు నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరుణోదయ జిల్లా కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ ఆట, పాటలు కష్టజీవుల చెమట చుక్కల నుండి, వారి పనిలో నుండే ఉద్భవించాయన్నారు. శ్రమజీవుల పోరాటాలే నిజమైన కళలకు మూలమని, ప్రజల సమస్యలను, వారి పోరాట స్ఫూర్తిని పాటల ద్వారా చైతన్యపరచడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమన్నారు. మే 11, 12, 13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బుచ్చిరాజు పిలుపునిచ్చారు. ఈ మహాసభల ప్రచారంలో అరుణోదయ కళారూపాలు కీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో అరుణోదయ మండల కార్యదర్శి కంగాల చిన్న వంగరావు, నాయకులు సరియం గౌష్, కోడె మంగరాజు, సోడెం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ చేసిన టియుసిఐ




**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు మండలంలోని పోలారం, కొమరారం, మాణిక్యారం, మసివాగు, దేశ తండ గ్రామపంచాయతీ కేంద్రంలో మే మొదటి తేదీన జరుపుకునే మే డే కార్మికుల కర్షకుల పండగ సందర్భంగా ఆదివారం టి యు సి ఐ సంఘ నాయకులు మేడే పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు. చికాగో పోరాట అమరవీరులప్రాణత్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోం దని, మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కార్మికవర్గం ఉద్యమించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రేస్ బోస్ పాయం వెంకన్న పిలుపు నిచ్చారు. ఆదివారం పోలారం కొమరారం దేశీయ తండా, మాణిక్యారం మసివాగు సెంటర్లలో హమాలీ గ్రామ పంచాయతీ సొసైటీ హమాలీల ఆధ్వర్యంలోపోస్టర్లను ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూప్రతి సంవత్సరం మేడే సందర్భంగా టియుసిఐ జాతీయ రాష్ట్ర కమిటీలు డిమాండ్స్ రూపొందించి పిలుపునిస్తాయని,ఈసారి. దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. పరాయి పాలనలోనే కార్మిక సంఘం పెట్టుకునే హక్కును కనీస వేతనాల హక్కును సాధించుకున్న చట్టాలను మన ఓట్లతో గెలిచిన మన పాలకులే కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ఏహక్కులు లేకుండా కట్టుబానిసలుగా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను తెలంగాణలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.మేడే ను కార్మికవర్గం స్ఫూర్తిగా తీసుకొని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, అన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, గాంధీ, సత్యనారాయణ, లక్ష్మయ్య, వీరన్న,లస్కర్,లక్ష్మణ్ సొసైటీ హమాలీ వీరన్న సునీల్ కౌసల్య హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి తన వివాహ వేడుక కు ఆహ్వానించిన సర్పంచ్ కిషోర్





**కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, సారపాక మేజర్ గ్రామపంచాయతీ, సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, వివాహ వేడుక డా: శ్రావణి ప్రియ తో మే 1వ తేదీన న్యూ పాల్వంచ, సుగుణ గార్డెన్స్ నందు పెద్దలు ఇరు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయగా తన వివాహ వేడుకకు హాజరుకావాలని పంచాయతీ రాజ్ ఉ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, మహిళ ఉ శిశు సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ములుగు జిల్లా, మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) ను ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తన వివాహ వేడుకకు తప్పనిసరిగా రావాలని వివాహ వేడుక శుభలేఖను మంత్రి సీతక్కకు అందజేసిన సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కిషోర్ శివరాం నాయక్ తో వారి శ్రేయోభిలాషులు,
పోట్రు ఏసుబాబు, దుగ్గెంపూడి శేషి రెడ్డి, పాల్గొన్నారు

# మీ పిల్లల స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉందా.. అయితే ఈ సమస్యలు వస్తాయి జాగ్రత్త..



ఆధునిక పేరెంటింగ్‌లో పిల్లల స్క్రీన్ టైమ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆందోళన పెరుగుతోంది. అయితే ఇప్పుడు ఇది పిల్లల అభివృద్ధిపై ప్రభావం చూపుతున్న నిశ్శబ్ద మహమ్మారిగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దేశంలో పిల్లల్లో మాట ఆలస్యం కేసులు పెరుగుతుండటానికి అధిక స్క్రీన్ టైమ్ ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు. పిల్లలు మొదటి మాట పలకకముందే వారి మెదడు కమ్యూనికేషన్‌కు సిద్ధమవుతుంది. జీవితంలోని మొదటి మూడు సంవత్సరాలు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకం. ఈ సమయంలో తల్లిదండ్రులతో జరిగే ప్రతి చిన్న సంభాషణ కూడా భవిష్యత్తులో మాట్లాడే సామర్థ్యానికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు మాట్లాడటం నేర్చుకోవడం పాసివ్‌గా జరగదు. వారు ముఖాముఖి సంభాషణల ద్వారా, తల్లిదండ్రుల ముఖ కవళికలకు స్పందించడం ద్వారా, శబ్దాలను అనుకరించడం ద్వారా నేర్చుకుంటారు. ఈ సహజ సంభాషణలు తగ్గి, వాటి స్థానంలో స్క్రీన్ వినియోగం పెరిగితే, పిల్లల మెదడుకు అవసరమైన కమ్యూనికేషన్ ప్రేరణ తగ్గిపోతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.సరైన సమయంలో మాటలు రాకపోతే..ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ట్యాబ్‌లు చిన్నారుల రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను శాంతపరచడానికి స్క్రీన్‌లను ఉపయోగిస్తున్నారు. ఇది తాత్కాలికంగా సహాయపడినా, దీర్ఘకాలంలో మాట అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు తగ్గిపోవడం వల్ల భాషా అభివృద్ధి దెబ్బతింటుంది. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో టీవీ నడుస్తుండటం కూడా పిల్లల మెదడుపై ఒత్తిడిని పెంచి, మాట నేర్చుకునే ప్రక్రియను మందగిస్తుంది. పిల్లలలో మాట ఆలస్యం లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించడం చాలా ముఖ్యం. ఒక సంవత్సరానికి పిల్లలు కొన్ని శబ్దాలు చేయాలి, తమ పేరును గుర్తించాలి. 18 నెలల వయస్సులో కొన్ని పదాలు పలకాలి. రెండు సంవత్సరాల వయస్సులో సులభమైన వాక్యాలు మాట్లాడగలగాలి. పిల్లలు కంటి కాంటాక్ట్ ఇవ్వకపోవడం, పేరుకు స్పందించకపోవడం, మాటల బదులు సంకేతాలతోనే కమ్యూనికేట్ చేయడం, పదాల వినియోగం తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే, అది మాట ఆలస్యానికి సంకేతంగా భావించాలి. చాలా సందర్భాల్లో అధిక స్క్రీన్ టైమ్ ఈ సమస్యకు కారణంగా ఉంటుంది.స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి..భారతీయ కుటుంబాల్లో న్యూక్లియర్ ఫ్యామిలీ వ్యవస్థ, బిజీ జీవనశైలి, గాడ్జెట్‌ల పెరుగుదల వల్ల స్క్రీన్ టైమ్ పిల్లల రోజువారీ జీవితంలో కీలక భాగమైంది. ఎడ్యుకేషనల్ వీడియోలు కూడా నిజ జీవిత అనుభవాలకు ప్రత్యామ్నాయం కావని నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి చిన్న వయస్సులోనే స్క్రీన్ వినియోగంపై నియంత్రణ అవసరం. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు స్క్రీన్ టైమ్ పూర్తిగా నివారించడం మంచిది. రెండు సంవత్సరాల పైబడిన పిల్లలకు రోజుకు గరిష్టంగా ఒక గంట మాత్రమే, అది కూడా తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, మాట్లాడడం, కథలు చెప్పడం, ఆటలు ఆడించడం వంటి కార్యకలాపాలు చేయాలి. భోజన సమయం, ఆట సమయం, నిద్ర సమయాల్లో స్క్రీన్‌లను పూర్తిగా దూరంగా ఉంచాలి. ముఖ్యంగా తల్లిదండ్రులే మంచి అలవాట్లను పాటిస్తే, పిల్లలు వాటిని అనుసరిస్తారు. పిల్లల మాట అభివృద్ధిపై సందేహం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. పీడియాట్రిషన్, స్పీచ్ థెరపిస్ట్ సహాయం తీసుకుంటే సమస్యను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మాట ఆలస్యం ఒక పెరుగుతున్న సమస్యగా మారుతున్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీన్ని నివారించడం పూర్తిగా సాధ్యమేనని నిపుణులు సూచిస్తున్నారు.

# డయాబెటిస్ ఉన్నవాళ్లు భేషుగ్గా ఈ పండ్లు తీసుకోవచ్చు గానీ



డయాబెటిస్‌తో బాధపడేవారు సాధారణంగా పండ్లకు దూరంగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే ఉద్దేశంతో చాలామంది వాటి జోలికి వెళ్లను కూడా వెళ్లరు. ఈ అభిప్రాయం సరైంది కాదు. వాస్తవానికి.. కొన్ని పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన పండ్లను ఎంచుకోవడం, వాటి ప్రభావంపై అవగాహన ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవాళ్లు మితంగా తీసుకోవాల్సిన అయిదు అద్భుత పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.బెర్రీలు డయాబెటిస్ ను నియంత్రిస్తాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్‌బెర్రీలు, బ్లాక్‌కరెంట్స్ వంటి వాటిలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. టైప్ 1 డయాబెటిస్ నుండి రక్షణ కల్పిస్తాయి. ఒక కప్పు బెర్రీలలో 15-20 గ్రాముల కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. బెర్రీలు టైప్ 1 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించగలవని, వాటిలోని పాలిఫెనాల్స్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించగలవని ఓ పరిశోధనలో వెల్లడైంది.ఆపిల్స్ కూడా అంతే. వీటిని కూడా డయాబెటిస్ ఉన్న వాళ్లు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. యాపిల్ లో కూడా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటమే కాకుండా, ఫైబర్‌కు గొప్ప వనరు. ఆపిల్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెక్టిన్ అనే పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, బరువు నిర్వహణకు తోడ్పడతాయి. వీటిని మితంగా తీసుకోవాలి.ఆశ్చర్యంగా అనిపించినా, డయాబెటిస్ రోగులు మామిడి పండ్ల రుచిని కూడా ఆస్వాదించవచ్చు. జార్జ్ మేసన్ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం ప్రకారం, యాపిల్ ప్రీడయాబెటిస్‌తో బాధపడుతున్న వయోజనులకు రక్షణ కల్పించగలదని గుర్తించారు. మామిడిలోని చక్కెరతో పాటు, ఫైబర్, ఇతర విటమిన్లు, పోషకాలు అదనపు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. 32 గ్రాముల చక్కెర కలిగిన మామిడి పండు, 11 గ్రాముల చక్కెర ఉన్న గ్రానోలా బార్ కంటే ఎక్కువ ప్రయోజనకరమైనది.కివీని కూడా డయాబెటిస్ ఫ్రెండ్లీ ఫ్రూట్ గా పరిగణిస్తారు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కివీలోని విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. పోర్షన్ కంట్రోల్ కీలకం. రోజుకు ఒకటి లేదా రెండు కివీలకు మాత్రమే పరిమితం అవ్వాలి. ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.
అవకాడోలు కూడా డయాబెటిస్ ను నియంత్రించగలవు. ఇవి ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

## రేవంత్ రెడ్డి హృదయం ఉన్న మనిషా.. కవిత వ్యాఖ్యలపై బాల్క సుమన్ కౌంటర్



హైదరాబాద్ :ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. గతంలో పార్టీ పెట్టిన ఆల నరేంద్ర, నాగం జనార్దన్ రెడ్డి, దేవేందర్ గౌడ్, విజయశాంతి, షర్మిల పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు. కొత్త పార్టీ పెట్టిన కవిత ప్రతిపక్షాలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయ డం దారుణమని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ను ప్రశ్ని ంచాలి కానీ.. ప్రతిపక్షాన్ని తిట్టడమేంటని మండిపడ్డారు. దీన్ని బట్టే ఆమె ఎవరికోసం పార్టీ పెట్టారో అర్థమవుతుందని చెప్పారు .కేసీ ఆర్‌ను మరమనిషి అని కవిత అనడం బాధా కరమని అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. సంక్షేమం అందిం చిన వ్యక్తి మరమనిషి అవు తారా అని నిలదీశారు. 70 లక్షల రైతులకు రూ.73వేల కోట్ల రైతుబంధు ఇచ్చినం దుకు కేసీఆర్ మర మనిషా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎగ్గొట్టిన రేవంత్ హృదయం ఉన్న మనిషా అని మండిపడ్డారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్‌ను విమర్శించే అర్హత కవితకు లేదని స్పష్టం చేశారు. సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసిన వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సమ్మర్ లో 'ఊటీ' టూర్.. బడ్జెట్ ధరకే ఫుల్ ఎంజాయ్ మస్తీ మజా..

హైదరాబాద్ :ఎండలు మండిపోతున్నాయి. బయటకు వెళ్లాలంటేనే ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తోంది. అలాగే వేసవి సెలవులు కూడా ఇచ్చేశారు. అయితే ఈ సమ్మర్ లో ఫ్యామిలీతో ఎక్కడికైనా వెళ్లా లని అనుకుంటున్నారా..? వేసవి నుంచి తప్పించుకోవడానికి కూల్ గా ఉండే ప్రాంతాల్లో విహరించాలని ఉందా..? అయితే ఊటీ వెళ్లండి. వేసవిలో బడ్జెట్ ధరకే ఊటీలో ఫ్యామిలీతో ఫుల్ ఎంజాయ్ చేయొచ్చు. మరి ఊటీకి ఎలా వెళ్లాలి..? తెలుగు రాష్ట్రాల నుంచి ఊటీకి ఎలా చేరుకోవాలి..? ఇక్కడ చూద్దాం. .ఓవైపు ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో పచ్చని ప్రకృతి మధ్య సేద తీరాలని అనుకుంటున్నారా..? మీ ఫ్యావి ఎలీతో హాయిగా సమయాన్ని గడపాలని అనుకు ంటున్నారా..? అయితే



మీకోసం తక్కువ ధరకే ఊటీ టూర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది ఐఆర్సీటీసీ. ఈ అద్భుతమైన ప్యాకేజీలో భాగంగా ఊటీలో ఎంచక్కా ఎంజాయ్ చేసే వీలుంది. ఈ టూర్ మొత్తం ఈ టూర్? 5 రాత్రులు, 6 పగళ్లు సాగుతుంది. ఈ టూర్ కు వెళ్లాలనుకునే పర్యటకులు సికింద్రాబాద్, నల్గొండ, గుంటూరు, తెనాలి రైల్వేస్టేషన్లలో ట్రైన్ ఎక్కే ఛాన్స్ ఉంది. అలాగే రిటర్న్ జర్నీలో ఆయా స్టేషన్లలో ట్రైన్ దిగొచ్చు.సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 2 గంటల 25 నిమిషాలకు ట్రైన్ స్టార్ట్ అవుతుంది. రాత్రి మొత్తం జర్నీ సాగు తుంది. ఇక రెండోరోజు ఉదయం 9 గంటలకు కోయంబత్తూర్ రైల్వే స్టేషన్ కు చేరుకుంటారు. అక్కడినుంచి ఊటీకి చేరుకు ంటారు. అక్కడే ఊటీ లేక్, బొటానికల్ గార్డెన్స్ ను వీక్షిస్తారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు భారీగా వేతనాల పెరుగుదల, ఎవరికి ఎంత బకాయిలు అప్పుడే..

హైదరాబాద్ :ఆర్టీసీ ఉద్యోగులకు భారీగా వేతనాలు పెరగ నున్నాయి. తాజాగా సమ్మె విరమణ సమ యం లో ఆర్టీసీ సంఘాలు ప్రభు త్వంతో చేసిన చర్చ లు ఫలించాయి. అందులో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటంతో పాటుగా 11 శాతం ఫిట్?మెంట్ కు ప్రభుత్వం అంగీక రిం చింది. దీంతో.. ఈ తాజా వేతన సవరణలో భాగంగా ఆర్టీసీలో పని చేస్తున్న పలు కేటగి రీలకు చెందిన వారి వేతనాలు పెరగనున్నాయి. సంస్థలోని 37,360 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది. అదే విధంగా బకాయిల చెల్లింపు పైనా



ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల వేతనాలు పెరగనున్నాయి. తాజాగా సమ్మె విరమణ చర్చల వేళ జరిగిన ఒప్పందం మేరకు 11 శా తం ఫిట్మెంట్ ఖరారు చేసారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పైనా సానుకూల నిర్ణయం తీసు కున్నారు. 2021 ఏప్రిల్ 1 నుంచి వేతన వస రణ అమలు చేసేందుకు నిర్ణయం జరిగింది. తాజాగా తీసుకున్న 11 శాతం ఫిట్మెంట్ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులతో పాటుగా 2021 ఏప్రిల్ 1 నుంచి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అమలు కానుంది. అప్పటి నుంచి చెల్లించాల్సిన బకాయిలు రిటైర్మెంట్ సమ యంలో చెల్లించనున్నారు. ఈ నిర్ణయంతో సంస్థ పైన రూ 2400 కోట్ల పైగా భారం పడు తుందని లెక్కలు వేసారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు రూ 2,178 కోట్లు చెల్లించాల్సి ఉంది. అదే విధంగా పదవీ విరమణ చేసిన వారికి రూ 230 కోట్లు ఇవ్వాలని తేల్చారు. ఎవరికి ఎంత మేర పెరుగుతుందంటే..

ఇక, తాజాగా ఖరారు పెంచిన 11 శాతం ఫిటె ంట్ తో ప్రతీ నెలా రూ 34.06 కోట్లు.. ఏటా రూ 415.2 కోట్లు చెల్లించాల్సి ఉంట ుందని లెక్కలు వేసారు. ఇదే లెక్కల ప్రకారం ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు పెరిగే వేతనాల పైనా స్పష్టత వచ్చింది. ఉద్యోగుల సర్వీసుకు అనుగుణం గా కండక్టర్లకు 4000 – 15000 వరకు, అదే విధంగా 17000


## ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు.. వాహనాల దారి మళ్లింపు



హైదరాబాద్ : నిత్యం అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధి ంచారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి హన్మ కొం డవైపు వెళ్లే మార్గాన్ని తాత్కాలికంగా అది కారులు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఫ్లైఓవర్ పనుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకు న్నారు. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద హన్మకొండ వైపు వెళ్ళే బస్సులు ఆగే బస్టాండ్‌ను నల్లచెరువు వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌కు మార్చారు. ఆదివారం నుంచి అక్కడే బస్సులు ఆగుతాయని అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బోడుప్పల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఏషియన్ థియేటర్ వద్ద నుంచి భగాయత్ లే-అవుట్ ద్వారా నాగోల్ చేరుకోవాలని సూచిం చారు.సికింద్రాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే భారీ వాహనాలు హబ్సిగూడ నుంచి నాచారం ద్వారా చెంగిచర్ల చేరుకుని అక్కడి నుంచి జాతీయ రహదారి చేరుకోవాలని, చిన్న వాహనాలు లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుంచి రహదారికి
చేరుకోవాలని సూచించారు.

## రూ.10కి సాంబార్ ఇవ్వలేదని.. తల్వార్‌తో దాడి చేసిన తాగుబోతు.. బీరంగూడలో దారుణం

సంగారెడ్డి జిల్లా :సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం జరిగింది. 10 రూపాయలకు సాం బార్ ఇవ్వలేదని కర్రీపాయింట్‌లో ఓ తాగు బోతు గొడవకు దిగాడు. ఆగ్రహంతో తల్వార్ తీసుకుని వారిపై దాడి చేశాడు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్లే.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేష న్ పరిధిలోని బీరంగూడ ఎమ్మార్వో కార్యా లయం ఎదుట ఓం శ్రీ సాయి కర్రీ పాయి ంట్‌లో ఉదయ్(27), అజయ్ (19) అన్నద మ్ములు పనిచేస్తున్నారు. వీరి వద్దకు మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి వచ్చి 10 రూపాయల సాంబార్ ఇవ్వాలని అడిగాడు. అందుకు వారు నిరాకరించారు. తమ వద్ద కర్రీ రూ.30



ఉంటుందని చెప్పారు. దీంతో రూ.30 సాంబార్‌ను రూ.10కే ఇచ్చేయాలని గొడవకు దిగాడు.వారు నిరాకరించడంతో ఆగ్రహానికి గు ైన తాగుబోతు.. తన వెంట తెచ్చుకున్న తల్వా ర్‌తో విరుచుకుపడ్డాడు. కర్రీపాయింట్ షటర్ మూసివేసి మరీ క్యాషియర్‌వారిని నరికాడు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో చార్మినార్ ఎక్స్ ప్రెస్ లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ :చార్మినార్ ఎక్స్ ప్రెస్ లో అగ్నిప్రమాదం సంభవించింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రైలు ఆలేరు స్టేషన్‌కు చేరుకుంటున్న సమయంలో ఎస్5 బోగీలో మం టలు చెలరేగాయి. తొలుత దట్టమైన పొగ వెలువడింది. ఆ వెంటనే భగ్గుమంటూ మం టలు అంటుకున్నాయి. క్షణాల్లో బోగీ మొత్తం కూడా వ్యాపించాయి. మంటలను గుర్తించిన వెంటనే లోకో పైలెట్లు రైలును నిలిఎ వేశారు.ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కొం దరు బోగీ నుంచి కిందికి దూకారు. ప్రయా ణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు లేదా ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమికంగా అందిన స మాచారాన్ని బట్టి తెలుస్తోంది. కాగా ఈ అగ్నిప్ర పమాదంపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. మం టలు చెలరేగిన కారణాలపై విచారణ కొనసాగుతోంది. షార్ట్ సర్క్యూట్ లేదా



సాంకేతిక లోపం కారణమని భావిస్తున్నారు .సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, రైల్వే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైల్వే రెస్క్యూ టీమ్, ఇతర సహాయక దళాలు పరిస్థితిని అదు పు లోకి తెచ్చాయి. ఈ ప్రమాదానికి సంబం ధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బోగీ నుంచి పొగ, మంటలు వెలువడటాన్ని ఇందులో స్పష్టంగా చూడొచ్చు. అకస్మాత్తుగా మంటలు చెలరే గాయని, కోచ్ అంతా పొగతో నిండిపో యిందంటూ ఓ ప్రయాణికుడు చెప్పడం రికార్డయింది.

## కేఏ పాల్ కళ్ళముందే ట్రంప్‌పై కాల్పులు! ప్రత్యక్ష సాక్షిగా షాకింగ్ నిజాలు


అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జేడీ వాన్స్ పాల్గొన్న ప్రతిష్ఠాత్మక విందు కార్యక్రమంలో కాల్పులు జరగడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది. వాషింగ్టన్ డీసీలోని ప్రఖ్యాత హిల్టన్ హోటల్‌లో 'మీడియా రిపోర్టర్స్ కరస్పాండెంట్స్' డిన్నర్ జరుగుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 5 నుండి 6 రౌండ్ల కాల్పులు జరగడంతో ఒక్కసారిగా అక్కడ భయానక వాతావరణం నెలకొంది. అయి తే, ఈ ప్రమాద సమయంలో తాను అదే హోటల్‌లో ఉన్నట్లు గ్లోబల్ పీస్ అంబాసిడర్, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై కేఏ పాల్ స్పందిస్తూ.. తాను క్రమం తప్పకుండా బస చేసే హిల్టన్ హోటల్‌లోనే ఈ కాల్పులు జరిగాయని ధృవీక రించారు. "ట్రంప్ పాల్గొన్న డిన్నర్ కార్యక్ర మంలో కాల్పులు జరిగినప్పుడు నేను లోపలే ఉన్నాను. సెక్యూరిటీ వెంటనే అప్రమత్తమై ట్రంప్, వాన్స్‌లను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం అందరూ క్షేమంగానే ఉన్నారు, కానీ ఈ తరహా దాడులు జరగడం దురదృష్టకరం" అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న పాపం, అవినీతి, అక్రమాల వల్లే ఇటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకు ంటున్నా యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడే ప్రెసిడెంట్ ట్రంప్ గారు పాల్గొన్న వింద ులో ఈ ఘటన జరిగింది. నేను వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో ఉంటున్నాను, సా ధారణంగా నేను ఎప్పుడూ ఇక్కడే ఉంటాను. కరస్పాండెంట్స్ డిన్నర్, మీడియా రిపోర్టర్స్ డిన్నర్ జరుగుతుండగా లోపల కాల్పులు జరి గాయి. ప్రస్తుతం అందరూ క్షేమంగానే ఉనా ్నరు. కానీ లోకంలో పాపం పెరిగిపోయింది, అవినీతి పెరిగిపోయింది, అక్రమాలు ఎక్కువ య్యాయి. కాల్పుల ఘటనలు, యుద్ధాలు




పెరిగిపోతున్నాయి. యుద్ధాలు ఆగిపోవాలని అందరూ ప్రార్థించండి. శాంతి స్థాపన కోసం నేను చేస్తున్న కృషి ఫలిస్తోంది. నేను ప్రతిపాదించిన 15 పాయింట్లకు ఇరు పక్షాల వారు అంగీకరించినట్లు సమాచారం అందింది. ఈ రోజు కూడా నేను యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తున్నాను. ఇరాన్ పార్లమెంట్ మినిస్టర్ గారు 'పాకిస్థాన్ నుంచి వెళ్ళిపోతే, మేము కేవలం కేఏ పాల్‌తోనే డీల్ చేస్తాం' అని చెప్పారు. ఇక్కడ అమెరికన్ నాయకులు సరిగ్గా కలవడం లేదు, అందుకే ఫిబ్రవరి 28 నుంచి జరుగుతున్న చర్చలు విఫల మవుతున్నాయి. వారికి శాంతి చర్చలు జరిపిన అనుభవం లేదు. నా సల హాలు తీసుకుంటున్నప్పటికీ, తమలో తాము మాట్లాడుకుంటున్నప్పటికీ.. వారిలో గర్వం, అహంకారం, సైతాను క్రియలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అందుకే నేను అన్ని పనులు మానుకుని రాత్రి పగలు వాషింగ్టన్ డీసీలోనే ఉంటున్నాను. ఎందుకంటే, యుద్ధాన్ని ఆపే ప్రధాన కేంద్రం (బటన్) ఇక్కడే ఉంది. మిస్టర్ ట్రంప్ గారు, నా మిత్రులు మరియు ఇతర నాయకులు అందరూ నా ప్రతిపాదనలకు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇది ఒక విజయం. లోక కల్యాణం కోసం మరొక్కసారి ప్రార్థించండి." – కేఏ పాల్.

## బ్లౌజ్ సరిగ్గా కుట్టలేదని రూ.లక్ష జరిమానా.. హైదరాబాద్ వినియోగదారుల కమిషన్ తీర్పు



తన సోదరుడి పెళ్లికి బ్లౌజ్ కుట్టమని ఓ మహిళ చీర ఇస్తే.. అడ్డదిడ్డంగా కత్తిరించిన ఓ కం పెనీకి భారీ జరిమానా పడింది. దీన్ని సేవా లోపంతో పాటు అనైతిక వ్యాపారంగా నిర్ధా రించిన హైదరాబాద్ జిల్లా వినియో గదారుల కమిషన్ 1 రూ.లక్ష పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. అలాగే బాధితురాలి కేసు ఖర్చులను కూడా తిరిగి చెల్లించాలని ఆదేశిం చింది.ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీ నగ ర్‌కు చెందిన కె.అమృతవర్షిణి సోదరుడికి కొద్దిరోజుల కిందట పెళ్లి నిశ్చయమైంది. ఈ నేపథ్యంలో బహుమతిగా వచ్చిన ఆడపడచు చీర(కంచిపట్టుచీర)ను బ్లౌజ్ మెటీరియల్‌తో పాటు స్టిచింగ్ కోసం 2025 జనవరి 25వ తేదీన బంజారాహిల్స్‌లోని బీ డిజైన్ ఫర్ యూ దుకాణంలో ఇచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రంలోగా డెలివరీ చేయాలని కోరారు. అడ్వాన్స్‌గా రూ.2500 చెల్లించారు. అయితే ఫిబ్రవరి 5వ తేదీన అమృతవర్షిణికి బీ డిజైన్ ఫర్ యూ కంపెనీ నుంచి కాల్ చేసి పొరపాటు జరిగిందని చెప్పారు.బ్లౌజ్ మెటీరియల్‌ను తప్పుగా కట్ చేశాం క్షమించండి అని కోరారు. దీనికి అమృతవర్షిణి ఆందోళన చెందగా.. ఎవరూ కనిపెట్టలేని విధంగా మగ్గం వర్క్ చేసి రీజాయిన్ చేసిస్తామని హామీ ఇచ్చారు. కానీ దాన్ని వారు నిలబెట్టుకోలేదు. పెళ్లికి ధరించలేని స్థితిలో బ్లౌజ్ ఉండటంతో ఆమె తీవ్ర ఆవేదన చెందింది. ధర చెల్లించాలని డిమాండ్ చేసింది.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి.. కవితకు లేదు: మల్లు రవి





హైదరాబాద్, ఏప్రిల్ 26: సీఎం రేవంత్ రెడ్డి కర్కోటకుడు, రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన సాగుతుందంటూ టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి తెలి పారు. సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలంటూ కవితను ఈ సంద ర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ప్రజల్లోకి వెళ్లాలని ఆమెకు సూచించారు. శనివారం మేడ్చల్‌లో కొత్త పార్టీ పేరు ప్రక టించిన సందర్భంగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఎంపీ మల్లు రవి స్పందించారు.

విమర్శించే హక్కు కవితకు లేదు..తెలంగాణలో రామ రాజ్యం నడుస్తుంటే కవితకు ఏ రకంగా హిట్లర్ రాజ్యం కనిపిస్తుందంటూ మల్లు రవి సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ రాజ్యం నడుస్తుందో.. కవిత సభకు హాజరైన ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. కొత్త పార్టీ పెట్టుకునే హక్కు కవితకు ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తండ్రి, బిడ్డలు ఏమైనా మాట్లా డుకో వచ్చునని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డిని.. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కవి తకు లేదన్నారు.అందుకే బీఆర్ఎస్ నుంచి బ య టకొచ్చింది..బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీల్లో కవిత 10 ఏళ్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# తెలంగాణలో స్వీయ జనగణన మహాయజ్ఞానికి శ్రీకారం: ఒక్క క్లిక్ తో సెన్సస్ ఇలా సబ్మిట్

హైదరాబాద్ :తెలంగాణలో ఓ మహాయజ్ఞానికి అడుగు ముం దుకు పడింది. రాష్ట్రంలోని ప్ర ధాన పట్టణ ప్రాంతం (క్యూర్) పరిధిలో 2027 స్వీయ జనగణన ఆరంభమైంది. మే 10వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ ప్రక్రి యలో.. గ్రేటర్ హైద రాబాద్ మున్సిపల్ కార్పొ రేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లను ఒకే జనగణన యూనిట్‌గా పరిగణిస్తారు. ఈ 15 రోజుల వ్యవధిలో.. ఆయా మున్సిపల్ కార్పొ రేషన్ ప్రాంతాల నివాసితులు తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చు.అనే అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో స్వచ్ఛందంగా సమర్పిం చవచ్చు. ఈ ఉదయం



గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా.. ఈ లాంఛనంగా ప్రారంభించారు. స్వీయ గణనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో మొదటగా తన పేరు నమోదు చేసుకున్న వ్యక్తి.. ఆయనే. ఈ కార్య క్రమానికి సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోలికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్, ఇతర అధికారులు హాజరయ్యారు.నగరంలో ప్రతి ఇంటిని లెక్కించేలా, పౌరు లందరూ స్వయ గణనలో పాల్గొని, 2027 జనాభా లెక్కల కార్య క్రమం విజయవంతంగా అమలు చేయడానికి సహకరించాలని ఈ సందర్భంగా గవర్నర్ శు క్లా, కమిషనర్ కర్ణన్ పిలుపునిచ్చారు. 2027 జనగణన దేశంలో మొట్ట మొదటి పూర్తి స్థాయి డిజిటల్ సెన్సస్ అవుతుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు ఇదే తొలి పొందుపరచనున్నారు.

# వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది.. మంత్రి నారాయణ ధ్వజం

**నెల్లూరు, ఏప్రిల్ 26 :** తనపై, ప్రభుత్వంపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి నారాయణతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు పెంచాలని సంకల్పించామని తెలిపారు. తన అభ్యర్థన మేరకు దాతలు ము దుకొచ్చారని తెలిపారు. ఓ దాత రూ.2 కోట్లు ఇచ్చారని.. ఒక్క పైసా కూడా కార్పొరేషన్ నుంచి ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో అవినీతి జరిగిందని వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.




ఎ= హైస్కూల్ రాష్ట్రంలోనే రోల్ మోడల్గా నిలిచిందని చెప్పుకొచ్చారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ నారాయణ గ్రూప్స్ నుంచి ఉచితంగా ఇస్తున్నామని స్పష్టం చేశారు. 10 బస్సులకు అయ్యే ఖర్చు నారాయణ విద్యాసంస్థలే భరిస్తున్నాయని వెల్లడించారు. యూనియన్ బ్యాంక్ 4 బస్సులు ఇచ్చిందని.. వాటి నిర్వహణకు అయ్యే ఖర్చులను నారాయణ విద్యాసంస్థలే భరిస్తున్నాయని తెలిపారు.పేదరికం వల్ల తాను నడిచి స్కూలుకు వెళ్లేవాడినని.. ఆ కష్టం పిల్లలకు రాకూడదనే... తమ సొంత నిధులు వెచ్చించి రూ.5 కోట్లతో 7,900 సైకిళ్లు పంపిణీకి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 15 మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లుగా అభివృద్ధి చేసేం దుకు దాతలు ముందుకొచ్చారని వెల్లడి ంచారు. దానిని కూడా వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నెల్లూరు కార్పొరేషన్ అభివృద్ధికి రూ.850 కోట్ల నిధులు తీసుకువచ్చామని.. తన దగ్గర పనిచేసే వారినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ, సోషల్ మీడియాలో కథనాలు ప్రచురించడం భావ్యం కాదని నారాయణ పేర్కొన్నారు.

## ఉపాధితో మారుతున్న ఉత్తరాంధ్ర ముఖచిత్రం: వీఎంఆర్డీఏ చైర్మన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 26:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో హైద రాబాద్ అభివృద్ధి చెందితే.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విశాఖపట్నం ఏఐ హబ్గా మారుతుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. ఆదివారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాకతో వేలాది ఉపాధి అవకాశాలకు తెర తీస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో యువత అంతా పండగ చేసుకుంటుందన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రపంచపటంలో విశాఖపట్నం మేరిసెలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గతంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర.. ఈ ఉపాధితో ఉత్తమ ప్రాంతంగా రూపాంతరం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. భోగాపురం అనుసంధాన రహదారులు జులై నాటికి అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. తర్లువాడకు అనుసంధాన రహదారులు సిద్ధం చేశామన్నారు. అనకాపల్లిలో ఆర్సీలార్ మిట్టల్, రెన్యూ సంస్థల రాకతో రాంబిల్లి, భోగాపురం అనుసంధానించే రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధమైందని ప్రణవ్ గోపాల్ చెప్పారు. గత ఐదేళ్లలో ఒక్క రహదారి కోసం కనీసం మట్టి వేసిన పాపాన పోలేదంటూ గత వైసీపీ ప్రభుత్వంపై ప్రణవ్ గోపాల్ నిప్పులు చెరిగారు.

## శ్రీవారి సేవకుల పై టీటీడీ కీలక నిర్ణయం, ఇక వారికీ అవకాశం..



**తిరుమల:** తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. టోకేన్ లేని భక్తుల సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శిలా తోరణం వరకు భక్తుల క్యూ లైన్లు కొనసాగుతున్నాయి. నిన్న శ్రీవారిని దర్శిం చుకున్న 80,350 మంది భక్తులు.. నిన్న తలనీ లాలు సమర్పించిన 36,597 మంది భక్తులు.. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.27 కోట్లు ఆదాయం వచ్చింది. కాగా.. శ్రీవారి సేవల విషయంలో టీటీడీ కీలక నిర్ణయాలు తీసు కుంటోంది .వేసవిలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. పెరుగుతున్న రద్దీకి అను గుణంగా టీటీడీ చర్యలు తీసు కొంటోంది. వీఐపీ బ్రేక్ దర్శనాల సిఫారసు లేఖలు నిలిపి వేయాలని డిసైడ్ అయింది. శ్రీవారి సేవ కార్యకలాపాలపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష చేసారు శ్రీవారి సేవకులకు సేవల కేటాయింపు, భక్తులకు సేవలు అందించే విధానంపై ముం దస్తు శిక్షణ, సంబంధిత విభాగాల సిబ్బంది సేవకులతో నడుచుకోవాల్సిన విధానం, సేవకుల నుండి ఫిర్యాదులు అందితే తక్షణ పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు.

## కొటియాలో ఇద్దరి గిరిజనుల అరెస్టు.. ఒడిశా పోలీసులపై మంత్రి ఫైర్..

**పార్వతీపురం మన్యం:** జనగణనకు సహకరించలేదని కొటియాలో ఇద్దరు గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేయడంపై ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహించారు. కొటియా గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఏపీలో మీ దౌర్జన్యం ఏంటని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి ప్రశ్నించారు. ఆ ప్రాంతం ఏపీకి చెందినదే అని స్పష్టం చేశారు. తమ భూభాగంలో మీ పెత్తనం ఏంటని ఒడిశా పోలీసులను మంత్రి నిలదీశారు. అరెస్టు చేసిన ఇద్దరినీ వెంటనే విడుదల చేయాలని మంత్రి సంధ్యారాణి డిమాండ్ చేశారు.వివాదం ఏంటి..? ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య కొటియా ప్రాంతం దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉంది. ఏపీలోని విజయనగరం, ఒడిశాలోని కోరాపుట్ జిల్లాల మధ్య ఈ ప్రాంతం ఉంది. ఇక్కడ ఉన్న 21 గ్రామాలను కొటియా గ్రామాలుగా పిలుస్తుంటారు. అయితే, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రా లుగా ఏర్పడిన సమయంలో ఈ గ్రామాలను ఏ రాష్ట్రంలోనూ కలపలేదు. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తింది. ఆ ప్రాంతం తమదంటే తమదంటూ వాదించాయి.



ఈ సమస్యపై 1968లో రెండు రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు వెళ్లాయి. ఏళ్ల తరబడి విచారణ అనంతరం ఈ పంచాయితీని పార్లమెంట్లో పరిష్కరించుకోవాలని 2006లో ధర్మాసనం తీర్పునిచ్చింది. అయితే, నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. కొటియా గ్రామాలను తమ ప్రాంతంగా రెండు రాష్ట్రాలు ప్రకటించు కున్నాయి. అక్కడ ఉన్న గిరిజనులకు ఇరు రాష్ట్రాలు తమ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాయి. వారి వద్ద రెండు రాష్ట్రాల ఓటర్ కార్డులు ఉంటాయి.

## డిజిటల్ జనగణనపై విజయవాడ, మార్కాపురంలో 5కె రన్

**విజయవాడ, మార్కాపురం ఏప్రిల్ 26 :** భారతదేశ చరిత్రలో తొలిసారిగా నిర్వహిస్తున్న డిజిటల్ జనగణన ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పి ంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా సెన్సస్ సెల్ఫ్ ఎన్యుమరేషన్(స్వీయ జనగణన) ఆప్షన్ను ప్రజలు వినియోగించుకోవాలని కోరుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ రోజు(ఆదివారం) ఉదయం విజయవాడ, ప్రకాశం జిల్లా మార్కాపురంలో భారీ స్థాయిలో 5కె రన్ కార్యక్రమాలు జరిగాయి.మార్కాపురంలో జనగణన ప్రచారంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేప్రకాశం జిల్లా మార్కాపురంలో కూడా స్వీయ జనగణన ప్రచారం జోరుగా సాగింది. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిసి 5కె రన్ను ప్రారంభించారు. ఈ రన్ పట్టణంలోని సప్తగిరి లాడ్జి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉత్సాహంగా సాగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సహా విద్యార్థులు పెద్ద సంఖ ్యలో పాల్గొని 'డిజిటల్ జనగణన' విజయ వంతం చేయాలని నినాదాలు చేశారు. పారదర్శకతకు 'డిజిటల్ జనగణన' నాంది: జేసీ ఇలక్కియావిజయవాడలో నిర్వహించిన 5కె రన్ను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ జనగణన ప్రాముఖ్యాన్ని వివరించారు. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చి ప్రతి ప్రశ్నా అడగటానికి చాలా సమయం పడుతుందని.. అదే ప్రజలు స్వయంగా ఆన్లైన్లో 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకుంటే సమయం ఆదా అవుతుందని వెల్లడించారు. స్వీయ నమోదు పూర్తిచేసిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని.. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీని




చూపిస్తే సరిపోతుందని తెలిపారు. డిజిటల్ పద్ధతిలో నమోదు చేయడం వల్ల డేటా విశ్వసనీయత పెరగడంతో పాటు ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని వివ రించారు. ఆ తర్వాత మే 1 నుంచి మే 30 వరకు స్పష్టం చేశారు.

## ఏపీలో ఇంధన కొరత.. ఆందోళనకు గురి కావద్దని ప్రభుత్వం సూచన

**అమరావతి :** ఏపీలో ఇంధన కొరత నానాటికి తీవ్రమవుతుంది. కొన్ని బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడంతో వాహనాలదారులు భారీ సంఖ్యలో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు. విజయవాడ, మార్కాపురం, పల్నాడు, గుంటూరు జిల్లాలో బంకుల వద్దవాహనాలు బారులు తీరాయి.గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇంధనం కొరతతో బంకుల మూసివేత వాహనా లదారులకు కలవరపాటుకు గురి చేస్తుంది . దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నాదెండ్ల మనోహర్, తదితరులు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేశారు. ఇంధన కొరతపై సాయంత్రం లోగా నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఏపీలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు : మంత్రి




నాదెండ్ల మనోహర్ఏపీలో డీజిల్, పెట్రోల్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశా రు. సరఫరాలో వచ్చిన చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతు న్నాయని, ఇందనానికి ఎలాంటి లోటు లేదని, ఆందోళన అవసరం లేదని వెల్లడించారు. సమాచార, ప్రసార మధ్యమాల్లో ఎప్పటికప్పుడు వివరాలు తెలపాలని చమురు కంపెనీలు, డీలర్లు, అధికారులతో పాల్గొన్నారు.

## మండే ఎండల వేళ పిడుగుల వర్షాలు- ఈ జిల్లాలకు తాజా అలర్ట్..

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఎండలు ఒక వైపు మండి పోతుంటే.. మరో వైపు అకాల వర్షాలు కొన సాగుతున్నాయి. కర్ణాటక నుండి తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో రాగల మూడు రోజు లు వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రాబోయే నాలుగు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాల్లో ఒకవైపు సూర్యుడు తన ప్రతాపం చూపిస్తుంటే, మరోవైపు అకస్మాత్తుగా మేఘాలు కమ్ముకుని ఈదురు గాలులతో వాతావరణం చల్లబడనుంది. పిడుగులు, బలమైన గాలుల





తో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏపీలోని రాయలసీమ తో పాటుగా యానంలో ఏప్రిల్ 28, 29 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కేవలం వానలే కాకుండా, ఆకాశం నుంచి పిడుగులు పడే ప్రమాదం ఉందని, పొలాల్లో ఉండే రైతులు, బయట తిరిగే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక తెలంగాణలో నేటి (ఏప్రిల్ 26) నుంచే ఈ ప్రభావం మొదలై 29వ తేదీ వరకు కొనసాగనుంది. గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలంటూఅదే విధంగా వర్ష సూచన ఉన్నప్పటికీ, పగటిపూట ఎండలు మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. తెలంగాణలో గరిష్టంగా 39 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రాయలసీమ వాసులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి నీరు ఎక్కువగా తాగాలని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం వేళ వేడి గాలులు వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉంది. కాగా, ఈ ఏడాది నైరుతీ కనిపిస్తున్నాయి.

## పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు- భారీగా క్యూ లైన్లు..

**అమరావతి :** ఏపీలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీ స్తోంది. కొరత రోజురోజుకీ పెరిగిపోతోంది. మెజారిటీ బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టడం వాహనదారులను ఆందళనకు గురిచేసింది. దీంతో పనులన్నీ వదులకుని పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కట్టారు వాహనదారులు.. పలు జిల్లాలో చాలాచోట్ల పెట్రోల్ బంక్లు బంద్ అయ్యాయి. దీంతో, పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు భారీగా క్యూలు కట్టారు.ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్, డీజిల్ కొరత రోజురోజుకీ పెరిగిపోతోంది. కొన్ని జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టడం వాహనదారులను ఆందోళనకు గురిచేసింది. పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కట్టారు వాహనదారులు. గోదావరి జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత వాహనదారులను ఇబ్బంది పెడుతోంది. వరికోతలు, ఆక్వా చెరువుల నిర్వహణపై డీజిల్ కొరత




ఎఫెక్ట్ పడుతోంది. రాజమండ్రిలోని పలు పెట్రోల్ బంకుల దగ్గర నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. బంకుల ముందు తెల్లవా రుజాము నుంచే వాహనదారుల పడిగాపులు కాశారు. గుంటూరు లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. చాలావరకు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. మరికొన్ని బంకుల్లో టూ వీలర్కి 500 రూపాయలు... ఫోర్ వీలర్కి వెయ్యి రూపాయల పెట్రోల్, డీజిల్ మాత్రమే కొడుతున్నారు.ప్రభుత్వం ఆరా.. అధికారులకు ఆదేశాలుకాగా, బారులు తీరారు.

## విదేశాలకు జగన్, న్యూ లుక్ లో - ఈ సారి అక్కడే




**అమరావతి :** మాజీ సీఎం జగన్ విదేశాలకు వెళ్లారు. బెంగళూరు నుంచి కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం యూరప్ బయల్దే రారు. నిత్యం ఒకే విధమైన వస్త్రధారణతో కనిపి ంచే జగన్ విదేశాలకు వెళ్లే సమయంలో కొత్త లుక్ లో దర్శనమిచ్చారు. సీబీఐ కోర్టు అను మతితో జగన్ ఈ పర్యటన ఖరారు చేసు కున్నారు. రెండు వారాల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. కాగా, ఈ సారి లండన్ కేంద్రంగా జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశాలకు బయల్దేరారు. కొద్ది రోజుల క్రితం ఈ మేరకు సీబీఐ కోర్టు అనుమతి కోరారు. కుటుంబ సభ్యులతో కలిసి యూపర్ పర్యటనకు వెళ్లేందుకు జగన్ ప్రణాళికలు సిద్ధం చేసారు. ఈ మేరకు కోర్టు అనుమతి కోరారు. తమ కుమార్తెల వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేసారు. 15 రోజుల పాటు జగన్ యూరప్ పర్యటన కొనసాగనుంది. ఈ పిటీషన్ పైన విచారణ చేసిన సీబీఐ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. షరతులతో కూడిన అను మతి మంజూరు చేసింది. కుటుంబంతో కలిసి యూరప్ దేశాల్లో పర్యటించేందుకు దాదాపు 25 రోజుల సమయం కావాలని కోరుతూ జగన్ దాఖలు చేసిన పిటిషన్పై న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. జగన్ విదేశాలకు వెళ్లాలంటే ప్రతిసారి కోర్టు అనుమతి తప్పనిసరి. ఆయన పాస్పోర్ట్ ప్రస్తుతం కోర్టు స్వాధీనంలోనే ఉంది.

# అనంతపురంలో అమానుషం.. ఆరేళ్ల చిన్నారిపై వైసీపీ నేత అఘాయిత్యం

**అనంతపురం జిల్లా, ఏప్రిల్ 26 :** అనంతపురం నగరంలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఒక చిన్నారిపై జరిగిన అకృత్యం, ఆపై నిందితుడిని కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించారనే ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. అనంతపురం అర్బన్ పరిధిలోని రుద్రంపేటలో దారుణ ఘటన వెలుగుచూసింది. వైసీపీ అండతో ఒక కామాంధుడు చిన్నారిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే,



నిందితుడికి స్థానికులు అక్కడికక్కడే శిక్ష విధించగా.. పోలీసులు నిందితుడిని వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన నేపథ్యమిదే..రుద్రంపేటలో నివసించే ఆరేళ్ల బాలికపై వైసీపీ నేత ఖాజా హుస్సేన్ అత్యాచారయత్నానికి పాల్పడిన విషయం వెలుగుచూసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. నిందితుణ్ని ఇంటి నుంచి బయటకు లాక్కొచ్చి, దేహశుద్ధి చేశారు. గుండు కొట్టించి, ముఖానికి రంగు పూసి వీధుల్లో ఊరేగించారు. ఆ తర్వాత ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్కు అప్పగించారు.పోలీసులు కేసును నీరుగార్చారా.?నిందితుడిని అప్పగించినప్పటికీ పోలీసులు వ్యవహరించిన తీరుపై బాధితురాలి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు వైసీపీ నేత కావడంతో పోలీసులు కేసు నమోదు చేయకుండా రాజీ చేసేందుకు యత్నించారని ఆరోపణలు వస్తున్నాయి. నిందితుడిని పోలీసులు కఠినంగా శిక్షించాల్సింది పోయి, మతిస్తిమితం లేదని కేసును పక్కదోవ పట్టించేప్రయత్నం చేశారని స్థానికులు మండిపడ్డారు.



## ఆ సినిమా మిస్ చేసుకున్నందుకు చాలా బాధపడ్డా..!

నటుడు రాజశేఖర్ ఒకానొక సమయంలో హీరోగా రాణించారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాజశేఖర్. ఇక ఇప్పుడు రూట్ మార్చి సహాయక పాత్రలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆ మధ్య నితిన్ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆ సినిమా పెద్దగా ఆడలేదు.. ఇక రీసెంట్ గా శర్వానంద్ నటించిన బైకర్ సినిమాలో హీరో తండ్రి పాత్రలో మెప్పించారు ఈ సినిమా మంచివిజయాన్ని అందుకున్నారు. అయితే రాజశేఖర్ తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలను మిస్ అయ్యాను అని తెలిపారు. నటుడు రాజశేఖర్ తన కెరీర్, వ్యక్తిగత జీవితంలోని కొన్ని ముఖ్యమైన అంశాలపై ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. తన బహిరంగ స్వభావం, రెమ్యూనరేషన్ విధానం, నత్తి సమస్య, అలాగే తన చిత్రాలకు సాయికుమార్ డబ్బింగ్ చెప్పిన వైనం వంటి విషయాలను పంచుకున్నారు. రాజశేఖర్ తనను తాను ఒక చిన్న పిల్లాడిలాగే భావిస్తానని, ఓపెన్ గా మాట్లాడటం వల్ల అప్పుడప్పుడు సమస్యలు ఎదురవుతాయని అన్నారు.గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌లో పలు విజయవంతమైన చిత్రాలను వదులుకున్నట్లు తెలిపారు. ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు.చిరంజీవి నటించిన ఠాగూర్, వెంకటేష్ నటించిన చంటి, అలాగే జెంటిల్మాన్ వంటి భారీ విజయాలు సాధించిన సినిమాలను తాను మిస్ చేసుకున్నానని ఆయన పేర్కొన్నారు. తాను వదులుకున్న సినిమాలలో ఏవి హిట్ అయ్యాయన్న ప్రశ్నకు సమాధానంగా, చాలా సినిమాలు ఉన్నాయని రాజశేఖర్ తెలిపారు. కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యంగా చంటి సినిమా గురించి వివరిస్తూ, మొదట తాను ఆ సినిమాను చూడాలనుకున్నానని, మరుసటి రోజు ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ రావాలని అనుకున్నానని తెలిపారు.అయితే, దర్శకుడు వాసు తనకు అంతగా సూట్ అవ్వకపోవచ్చని ఎవరో చెప్పడంతో పాటు, ఉదయాన్నే షూటింగ్ ఉండటంతో తాను ఆ సినిమా చూడకుండానే వచ్చేశానని వివరించారు. తర్వాత వెంకటేష్ నటించిన చంటి సినిమా చూసినప్పుడు చాలా పశ్చాత్తాపపడ్డానని రాజశేఖర్ అన్నారు. ఆ సినిమాను తాను చూసి ఉంటే, వదులుకునేవాడిని కాదని, దాన్ని కొనుగోలు చేయడానికి పోటీ పడేవాడినని ఆయన తెలిపారు. ఇక ఇప్పుడు సోలో హీరోగా సినిమాలు చేస్తూనే సహాయక పాత్రలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను అని ఇటీవలే తెలిపారు రాజశేఖర్.

## వామ్మో.. ఆ సినిమాకు సీక్వెలా.



సౌత్ ఇండస్ట్రీలో పలు చిత్రాలు ప్రేక్షకుల మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి. కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మొదట్లో డిజాస్టర్ సాధించినప్పటికీ.. ఆ తర్వాత నెమ్మదిగా కల్ట్ క్లాసిక్ హిట్ మూవీస్ గా నిలిచాయి. అలాగే ఆ చిత్రాలకు ఇప్పుడు సీక్వెల్స్ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఓ హీరోయిన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది. సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం ఎడారుల్లో షూటింగ్ చేయడం చాలా శారీరక శ్రమతో కూడుకున్న పని. ఆ సినిమా కోసం నేను చాలా కష్టపడ్డాను. అయితే ఇప్పుడు మళ్ళీ అదే రిస్క్ తీసుకోవడానికి నేను సిద్ధంగా లేను. పైగా మొదటి భాగం వచ్చి చాలా కాలం అయ్యింది, ఇప్పుడు నా వయస్సు కూడా పెరిగింది. అందుకే సీక్వెల్‌లో నేను ఉండకపోవడమే మంచిదని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా, ఈ సీక్వెల్ ధనుష్‌తో భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని, అది ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## జీవితంలో ఆయనను మర్చిపోలేను


నటుడు రవి తేజ ఒక రేపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను చేయాలని కోరుకున్న పాటల గురించి ప్రస్తావిస్తూ, అభిలాషలోని "యురేకా సకమిక", డాన్ చిత్రంలోని "కై కై పనస" పాటలను పేర్కొన్నారు. తన డిక్షనరీలో బోరింగ్ అనే పదానికి స్థానం లేదని, తనతో తాను సమయం గడపడానికే ఇష్టపడతానని రవి తేజ తెలిపారు. ఎవ చేయడం సహజమని, అయితే ఒకే తప్పును పదేపదే చేయకూడదని ఆయన సూచించారు.తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్‌ను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు. తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్", "కిక్", "ఆటోగ్రాఫ్"లను రవి తేజ ప్రస్తావించారు. దర్శకులు తన కెరీర్‌పై చూపిన ప్రభావాన్ని వివరిస్తూ, ఎస్.ఎస్. రాజమౌళి తనను తదుపరి స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. శ్రీను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు.తన కెరీర్‌లో అత్యధిక టేక్‌లు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, జగపతి బాబుతో కలిసి ఒక సన్నివేశానికి 36 టేక్‌లు, ధమాకా సినిమాలో ఒక సాధారణ కార్ దిగే షాట్‌కు 20 టేక్‌లు తీసుకోవడం వల్ల తనకు యాక్టింగ్ రాదేమో అన్న సందేహం కలిగిందని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమా నిర్మాణం చేపడతానని, అయితే తెరపై కాకుండా దర్శకుడిగా ఉండటానికి మొగ్గు చూపుతానని ఆయన తెలిపారు. అలాగే తన జీవితంలో డైరెక్టర్ రాజమౌళితో ఉన్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. తన కెరీర్‌లో



## జానీ సినిమా హిట్టై ఉంటే నేను చేసే పని అదే..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి తెలిసిందే. ముఖ్యంగా ఆయన సినిమాలకు ఉండే ఫాలోయింగ్ చెప్పక్కర్లేదు. బద్రి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తొలి ప్రేమ, తమ్ముడు, ఖుషి వంటి చిత్రాలతో నటుడిగా తనదైన ముద్ర వేశారు. చిరంజీవి సోదరుడిగా వెండితెరకు పరిచయమైన పవన్.. తన నటనతో.. మేనరిజంతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఎన్నో సవాళ్లు, విమర్శలను ఎదుర్కొని తన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పవన్ దర్శకత్వం వహించిన సినిమా జానీ. అప్పట్లో ఈ సినిమా ఓ సంచలనం అనే చెప్పాలి. అప్పటివరకు తాను నటించిన సినిమాల్లో కేవలం యాక్షన్ సీక్వెన్స్ మార్షల్ ఆర్ట్స్ మాత్రమే చేసిని పవన్.. జానీ సినిమా కోసం లాస్ ఏంజిల్స్, జపాన్ వెళ్లి మరిన్ని మెళకువలు నేర్చుకున్నారు.అప్పటికే యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న పవన్ మేకోవర్ చూసి ఫ్యాన్స్ షాకయ్యారు. ముఖ్యంగా జానీ సినిమా సమయంలో పవన్ స్టైల్, కర్చీఫ్, బనియన్స్ తెగ ట్రెండ్ అయ్యాయి. అలాగే ఈ సినిమా విడుదలకు ముందే విడుదలైన పాటలు మూవీపై అంచనాలు క్రియేట్ చేశాయి. 250కి పైగా ప్రింట్స్ తో 2003 ఏప్రిల్ 25న విడుదలైంది ఈ మూవీ. ఎన్నో అంచనాలతో థియేటర్లలోకి అడుగుపెట్టిన అభిమానులు ఒక్కసారిగా షాకయ్యారు. ఎందుకంటే ఖుషి, బద్రి సినిమాల్లో చూసిన పవన్ లుక్స్ ఆ సినిమాలో కనిపించలేదు. పూర్తిగా బక్క చిక్కిన పవన్ ను ఫ్యాన్స్ తట్టుకోలేకపోయారు.గతంలో ఓ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ.. "నేను నటించి దర్శకత్వం వహించిన సినిమా ఫ్లాప్ అయ్యింది. సత్యం ఒప్పుకుని తీరాలి. తప్పించుకుని తిరగడానికి వీల్లేదు. క్రియేటివ్ ఫీల్డ్ లో ఫెయిల్యూర్ సహజం. దానికి భయపడకూడదు. ఆ సమయంలో నాకు అన్నయ్య చెప్పిన మాట గుర్తుంది. ఇంకా కష్టపడి ఉంటే బాగుండేది అన్నారు. కష్టపడ్డాను. కానీ అది సరైన దారిలో విధి విధానాలతో కష్టపడలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుంది. జానీ సినిమా అవివేకంతో చేయలేదు. నాకు తెలిసి ఆరోజుకు దొరికిన మార్గాన్ని

## కమెడియన్ మహేష్ భార్యను చూశారు..



మహేష్ అచంట అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ.. రంగస్థలం మహేష్ అంటే చాలామంది గుర్తుపడతారు. తూర్పు గోదావరి జిల్లా రాజోలుకు చెందిన మహేష్.. సినిమాల్లో కమెడియన్‌గా, కీలక పాత్రల్లో నటిస్తూ.. మంచి యాక్టర్‌గా ముందుకు సాగుతున్నాడు. అయితే నటుడిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు మహేష్. సినిమా ఆఫీసులు ఎంత దూరంలో ఉన్న నడుస్తూ వెళ్లేవాడు. తండ్రి చనిపోయినప్పుడు అతని వద్ద 10 రూపాయలు కూడా లేవు. జబర్దస్త్ షోలో వేషాల కోసం పడిగాపులు కాసేవాడు. షకలక శంకర్.. తొలుత అతడిని జబర్దస్త్ స్టేజ్ ఎక్కించాడు. అలా జబర్దస్త్‌లో కనపడుతూ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేశాడు.2017లో దర్శకుడు సుకుమార్ రంగస్థలంలో అవకాశం ఇచ్చిన తర్వాత.. అతడి ఫేట్ మారిపోయింది. ఆ చిత్రంలో చిట్టిబాబు స్నేహితుడిగా నటించి.. విపరీతమైన గుర్తింపు పొందాడు. మహేష్ స్కిల్ అందరికీ తెలియడంతో వెనువెంటనే అవకాశాలు వచ్చాయి. శతమానం భవతి, మహానటి చిత్రాలతో నటుడిగా స్థిరపడిపోయాడు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888